


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 21-12-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 98 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# దేశాభివృద్ధ్యర్థం.. ఇదం శరీరం



**బుధవారం పార్లమెంటరీ పార్టీ సమావేశం ● ప్రధాని రాకతో జయజయధ్వానాలు**
**● అధికారం ప్రజా సేవకే ● సమావేశంలో మోదీ భావోద్వేగ ప్రసంగం**

దిల్లీ: భాజపా పార్లమెంటరీ పార్టీ సమావేశం బుధవారం జరిగింది. పార్లమెంట్‌లోని లైబ్రరీ భవనంలో జరిగిన ఈ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ, భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్‌షా, పార్టీ అగ్రనేత ఎల్‌కే అడ్వాణీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, సుష్మాస్వరాజ్ తదితరులు హాజరయ్యారు.

ప్రధాని మోదీ హాల్‌లోకి రాగానే.. పార్టీ నేతలంతా నిల్చుని జయ జయధ్వానాలు చేశారు. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించిన నేపథ్యంలో మోదీ నాయకత్వాన్ని అభినందించారు. అనంతరం ప్రధాని మోదీ, అమిత్‌షాను నేతలు సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు. ఈ దేహం దేశం కోసమే అంటూ ఉద్విగ్నంగా చెప్పారు.

**అధికారం ప్రజా సేవకే..**

అనంతరం పార్టీ నేతలు, కార్యకర్తలనుద్దేశించి మోదీ ప్రసంగించారు. ఇదో పెద్ద విజయం. ఇప్పుడు మనం 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాం. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ 18 రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. అని మోదీ అన్నారు. అధికారమనేది ప్రజల కోసమే.. వారిని సంతోష పెట్టడానికే అని ఆయన చెప్పుకొచ్చారు. తన నుంచి ఇంకా ఎంత పని ఆశిస్తున్నారో అంత తీసుకోవచ్చని పేర్కొన్నారు. తరువాయి 2లో



## వడ్డీనే.. రూ. 58వేల కోట్లు




**దీంతో బడ్జెట్‌కు నష్టమే**
**కాగ్ నివేదికలో వెల్లడి**

దిల్లీ: వ్యక్తులు లేదా సంస్థలు కట్టిన ఆదాయపు పన్నులో కొంత మొత్తాన్ని రీఫండ్ రూపంలో తిరిగి ఆయా వ్యక్తులు, సంస్థలకు చెల్లిస్తుంది కేంద్ర ప్రత్యక్ష పన్నుల సంస్థ (సీబీడీటీ). అయితే కొన్ని సార్లు ఈ రీఫండ్ ఇవ్వడం ఆలస్యం అవుతుంది. అలాంటప్పుడు దానికి వడ్డీ కూడా చెల్లిస్తారు. అలా గత 9 సంవత్సరాల్లో తరువాయి 2లో

## చట్టప్రకారమే నిధులిస్తాం!



**రెవెన్యూ లోటును భర్తీ చేస్తాం**
**భాజపా ఏపీ బృందంతో జైట్లీ**

దిల్లీ: పోలవరం ప్రాజెక్టుకు చట్టప్రకారం నిధులు సమకూరుస్తామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ అన్నారు. రెవెన్యూ లోటు భర్తీ విషయాన్ని పరిశీలిస్తున్నట్టు ఆయన భాజపా ఆంధ్రప్రదేశ్ శాఖ నేతలతో పేర్కొన్నట్టు సమాచారం. బుధవారం అరుణ్ జైట్లీతో భాజపా తరువాయి 2లో

## డీఎస్సీ నిర్వహణపై మంత్రి గంటా సమీక్ష



అమరావతి: ఖాళీలు, సిలబస్, అర్హతలపై ఏపీపీఎస్సీ చైర్మన్, విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి గంటా శ్రీనివాసరావు సుదీర్ఘ చర్చలు జరిపారు. జూన్ 12న ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్‌లు ఇస్తామని మంత్రి గంటా తెలిపారు. డీఎస్సీ నిర్వహణపై మంత్రి గంటా సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశానికి ఏపీపీఎస్సీ చైర్మన్, విద్యాశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. డీఎస్సీ ఎలా నిర్వహించాలో స్పష్టత రావాల్సి ఉంది.

## మంత్రి నారా లోకేశ్‌కు స్కోచ్ అవార్డు

**అవార్డు సాధనకు కృషి చేసిన అధికారులందరికీ లోకేశ్ అభినందనలు**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు స్కోచ్ అవార్డులు దక్కాయి. పంచాయతీరాజ్ శాఖ మొత్తం 5 అవార్డులు సాధించింది. అలాగే స్కోచ్ టెక్నాలజీ క్యాటగిరిలో మంత్రి నారా లోకేశ్‌కు అవార్డు దక్కింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల డ్యాష్ బోర్డు, బ్లూ ఎకానమీ క్యాటగిరీలో జలవాణి కాల్ సెంటర్, ఎన్టీఆర్ జలసిరి, ఐవోటీ ద్వారా ఎల్ఈడీ లైట్ల పర్యవేక్షణకు మొబిలిటీ అవార్డులు వచ్చాయి. ఇక ఆర్ఎఫ్ఐడీ కార్డు ద్వారా చెత్త సేకరణ పథకానికి కూడా అవార్డు దక్కింది. ఇదిలా ఉండగా అవార్డులు సాధించేందుకు కృషిచేసిన అధికారులకు రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలియజేశారు.

## ప్రతిపక్ష పార్టీని అణచివేయాలని అధికార పార్టీ కుట్రలు

- రాష్ట్రంలో అధికార పార్టీ దుష్పాలన సాగుతోంది
- ఎమ్మెల్యేలను కొంటూ రాజ్యాంగాన్ని హేళన చేస్తున్నారు
- దళితులపై వివక్ష అన్యాయం
- పెందుర్తి బాధితులకు అండగా ఉండాలి
- ప్రజాకోర్టులో చంద్రబాబుకు శిక్ష తప్పదు
- వైకాపా సీనియర్ నేత బొత్స వ్యాఖ్యలు



హైదరాబాద్ : ప్రతిపక్ష పార్టీని అణిచివేసేందుకు అధికార పార్టీ కుట్రలు చేస్తోందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజాకోర్టులో చంద్రబాబుకు శిక్ష తప్పదని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బొత్స సత్యనారాయణ బుధవారం మీడియాతో మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. అధికార పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా, అవమానించినా దృఢ సంకల్పంతో వైఎస్ జగన్ ముందుకు సాగుతున్నారని అన్నారు. జగన్ వ్యక్తిత్వాన్ని కించపరిచేలా కథనాలు రాయిస్తూ, అధికార పార్టీ గ్లోబల్ ప్రచారం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు మంచి సంక్షేమ ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారని, రాజన్న రామరాజ్యాన్ని వైయస్ జగన్ తీసుకువస్తారని ప్రజలు తరువాయి 2లో

## జయ వీడియోపై ఎన్నికల కమిషన్ సీరియస్



చెన్నై: తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలిత అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా తీసిన వీడియో బయటకు రావడంపై కేంద్ర ఎన్నికల కమిషన్ (సీఈసీ) సీరియస్ అయింది. గురువారం ఆర్కే నగర్ స్థానానికి ఉప ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఈ వీడియో విడుదల కావడంపై పలు అనుమానాలు తరువాయి 2లో




## సేమ్ సీన్.. రిపీట్



- మోదీ క్షమాపణ చెప్పితీరాలి : కాంగ్రెస్ సభ్యులు
- క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదు : బీజేపీ సభ్యులు
- సభను వాయిదా వేస్తున్నా
- రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు

న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాల్సిందే. బుధవారం ఉభయసభల్లోనూ విపక్షాలు ఇదే డిమాండ్ చేశాయి. దీంతో రెండు సభలూ దద్దరిల్లాయి. గుజరాత్ ఎన్నికల్లో పాకిస్థాన్ జోక్యం చేసుకుంటున్నదని ఇటీవల ఎన్నికల ప్రచార సమయంలో ప్రధాని మోదీ ఆరోపించారు. ఆ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్న కాంగ్రెస్ నేతలు పార్లమెంట్‌లో దుమారం లేపుతున్నారు. శీతాకాల సమావేశాల ఆరంభం నుంచే ప్రధాని మోదీ సభలో క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూనే ఉన్నారు. లోక్‌సభ, రాజ్యసభలు కూడా బుధవారం మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడ్డాయి. రాజ్యసభలో చైర్మన్ వెంకయ్యనాయుడు ఈ అంశంపై మాట్లాడారు. నిరసన వ్యక్తం చేసే పద్ధతి ఇది కాదు, ఎవరూ క్షమాపణలు చెప్పలేరు, సభలో ఏమీ జరగలేదు, పాక్ జోక్యం చేసుకుందన్న ప్రకటన సభలో చేసింది కాదు అని చైర్మన్ వెంకయ్య అన్నారు.

మళ్లీ మధ్యాహ్నం కూడా రాజ్యసభలో అదే సీన్ రిపీట్ అయ్యింది. విపక్షాలు ప్రధాని క్షమాపణ చెప్పాలంటూ వెల్‌లోకి దూసుకువెళ్లాయి. మాజీ ప్రధాని మన్మోహన్‌పై చేసిన తరువాయి 2లో

# 23 తేదీ నుంచి క్రెడాయ్ ప్రోపర్టీ షో




విశాఖపట్నం : విశాఖ కొనుగోలుదారుల ప్రయోజనాల కాంక్షించి క్రెడాయ్ ఆధ్వర్యంలో ప్రోపర్టీ షో నిర్వహిస్తున్నామని అందూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్రెడాయ్ చైర్మన్ జివిఎస్ఎస్ నారాయణ అన్నారు. బుధవారం ప్రముఖ హెటల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ స్థిరాస్తి విక్రయాలన్నింటినీ ఒకేచోట ఏర్పాటుచేసి ప్రజలకు కావలసిన ప్రాంతంలో, నాణ్యమైన ప్రొడక్ట్‌ను సరసమైన ధరలకు ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. ఈ నెల 23 తేదీ నుంచి 25 వరకు ఆంధ్రాయూనివర్సిటీ ఇంజనీరింగ్ కళశాల మైదానంలో ఈ షో నిర్వహిస్తున్నట్లు అన్నారు. కెడ్రాయ్ అధ్యక్షుడు కోటీశ్వరరావు మాట్లాడుతూ లాభార్జన ధ్యేయం లేకుండా ప్రజలందరికి ఉపయోగపడేలా ఈ షో నిర్వహిస్తామన్నారు. ఇందలో 130 స్టాల్స్‌ను ఏర్పాటుచేస్తున్నామని ప్రారంభ రోజున అద్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమానికి స్టీల్‌ప్లాంట్, ఎస్‌బిఐ, మంగళ్ టిఎంటి, ఎంవీవీ బిల్డర్స్, సుధాకర్ పైపులు తదితరులు ప్రధాన స్పాన్సర్లని, 10 బ్యాంకులు రుణాలివ్వడాకి ముందుకు వచ్చాయన్నారు.

ఈ షోకి విచ్చేసిన వారందరికీ ఒక లక్కీ కూపన్ ఇస్తామని లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలకు ఒక కారు మొదటి బహుమతిగా, టూవీలర్ రెండవ బహుమతిగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విశాఖ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో క్రెడాయ్ సభ్యులు, కెఎస్ఆర్‌కే రాజు, వి. దర్మేందర్ పాల్గొన్నారు.

# బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడ నిర్మించాలి



అచ్యుతాపురం: పరిశ్రమల రాకతో పరిశ్రమ లలో ఉపాది లేక నిర్వాసితులు పశువుల పెంపకం ద్వారా జీవనోపాది పొందుతున్నారు. అయితే పశుగ్రాసం లేక పశువులకు మేత పెట్టలేని పరిశ్థితి ఏర్పడటంతో పశువులు ఎక్కడ పశుగ్రాసం ఉంటే అక్కడకు వెళ్ళి గడ్డి మేస్తు ప్రమాదాలకు గురౌతున్నాయి. బుదవారం సెజ్‌లో గల పూడిమడక వెళ్లే మార్గంలో బ్రిడ్జి కోసం నిర్మించిన 20 అడుగుల ఎత్తులో ఉన్న గోడ సమీపంలో గడ్డి మేస్తున్న ఆవు ప్రమాదపు సాత్తు కాలి జారి క్రింద పడిపోయింది. దీంతో ఆవు యొక్క వెనుక బాగము తీవ్రంగా గాయపడంతో ఆవు లేవలేని పరిస్థితిలో ఉంది. అయితే ఆవు గల యజమాని బ్రిడ్జి గోడలపై రక్షణ గోడ లేకపోవడంవలనే ఎక్కువగా మూగ జీవులు ప్రమాదాలకు గురౌతున్నాయని వాపోయారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జికి ఇరువైపులా రక్షణ గోడ నిర్మాంచాలని పలువురు కోరుతున్నారు.

## ఎంపీ పొంగులేటికి
# కేసీఆర్ పరామర్శ

కల్లూరు: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం ఖమ్మం జిల్లాలోని నారాయణపురం ప్రాంతానికి వెళ్లారు. ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తండ్రి రాఘవరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబ సభ్యుల్ని పరామర్శించేందుకు కేసీఆర్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నారాయణపురం వెళ్లారు.

ఈ సందర్భంగా రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారితో మాట్లాడారు. ముఖ్యమంత్రి వెంట హోం మంత్రి నాయని నరసింహారెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, డీజీపీ మహేందర్‌రెడ్డి, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్, తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నర్సీపట్నం : నర్సీపట్నం మార్కెట్ యార్డులో వెలుగు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎంపిపి సుకల రమణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారుల బారిన పడకుండా ఈ కేంద్రాన్ని వినియోగించుకోవాలన్నారు. సాధారణ రకము ధాన్యంకు క్వింటా రూ.1554, గ్రేడ్‌ఎకు రూ.1590లు గిట్టుబాటు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరంగస్వామి, టీడీపీ నాయకులు గెడ్డం వీర్రాజు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# సముద్రంలో వేటకు వెళ్ళి మత్స్యకారుని మృతి

అచ్యుతాపురం: మండలంలోని మత్స్యకార గ్రామమైన పూడిమడకలో మత్స్యకారుడు చేపల వేటకు వెళ్ళి మృతి చెందిన సంఘటన బుదవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పుడిమడక శివారు కడపాలెం గ్రామానికి చెందిన మేరుగు రాజయ్య (65) చేపల వేటకు వెళ్లి సముద్రపు అలల్లో ప్రమాదపు సాత్తు పడిపోయి మృతిచెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. దీనిపై స్థానిక ఎస్ఐ డి.దీనబంధు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ర్యాలీకి బ్రేక్.. నష్టాల్లో మార్కెట్లు



ముంబై : సరికొత్త రికార్డు స్థాయిల వద్ద ప్రారంభమైన స్టాక్ మార్కెట్లలో లాభాల స్వీకరణ చోటు చేసుకోవడం తో, మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. ప్రారంభ లాభాలన్నింటినీ మార్కెట్లు కోల్పోయాయి. చివరికి సెన్సెక్స్ 59 పాయింట్ల నష్టంలో 33,777 వద్ద, నిఫ్టీ 19 పాయింట్ల నష్టంలో 10,444 వద్ద స్థిరపడ్డాయి. నాలుగు రోజుల ర్యాలీ తరువాత మార్కెట్లు నేటి ట్రేడింగ్‌లో కన్సాలిడేషన్ బాటలో నడిచాయి. దీనికి తోడు అంతర్జాతీయంగా వచ్చిన సంకేతాలు కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. దీంతో మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ తన 10,450 మార్కును నిలబెట్టుకోలేకపోయింది. అయితే నేటి ట్రేడింగ్‌లో రిలయన్స్ గ్రూప్ షేర్లు దూసుకెళ్లాయి. ముఖ్యంగా రిలయన్స్ కమ్యూనికేషన్స్ 45 శాతం వరకు లాభాల పంట పండించాయి. రిలయన్స్ ఇన్‌ఫ్రాక్ట్చర్, రిలయన్స్ క్యాపిటల్, రిలయన్స్ పవర్ 7-12 శాతం లాభపడ్డాయి. అటు డాలర్‌తో రూపాయి మారకం విలువ 5 పైసల నష్టంలో 64.09గా నమోదైంది. ఎంసీఎక్స్ మార్కెట్‌లో బంగారం ధరలు 84 రూపాయల నష్టంలో రూ.28,489గా ఉన్నాయి.

## నిధుల వ్యయానికి
# కార్యాచరణ పథకం

బెంగళూరు : శాసనసభ్యుల ప్రాదేశిక అభివృద్ధి పథకం కింద ఖర్చు కాని నిధుల్ని వినియోగించేందుకు ప్రత్యేక కార్యాచరణ పథకాన్ని జనవరి మూడో తేదీ లోగా రూపొందిస్తామని విజ్ఞాన సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి ఎం.ఆర్.సీతారాం తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిధులు వ్యయం చేసేందుకు కార్యాచరణ పథకాన్ని రూపొందించాలని జిల్లాధికారుల్ని ఆదేశించినట్లు వెల్లడించారు.

ఇలాంటి మొత్తం రూ.406 కోట్లు ఉన్నట్లు వివరించారు. స్వల్ప కాలిక టెండర్లను ఆహ్వానించి వివిధ పనుల కోసం గుత్తేదారులకు అప్పగిస్తామన్నారు. వైద్య, విద్యారంగాలకే నిధుల ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## దేశాభివృద్ధ్యర్థం.. ఇదం శరీరం

సమావేశం అనంతరం కేంద్రమంత్రి అనంత్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. సమావేశంలో ప్రధాని చేసిన ప్రసంగాన్ని మీడియాకు వివరించారు. ప్రతిపక్షాలు చేసే అనవసరమైన, రెచ్చగొట్టే వ్యాఖ్యలను పట్టించుకోవద్దని.. అవన్నీ అసంబద్ధమైనవి అని మోదీ చెప్పారని అనంత్‌కుమార్ అన్నారు. గుజరాత్, హిమాచల్ ముఖ్యమంత్రుల ఎంపిక అజెండాగా ఈ సమావేశం జరిగింది.

## వడ్డీనే.. రూ. 58వేల కోట్లు

కేవలం రీఫండ్‌కు ఇచ్చే వడ్డీ కోసం సీబీడీటీకి అయిన ఖర్చు ఎంతో తెలుసా? అక్షరాలా.. రూ. 58,500 కోట్లు. ఈ మేరకు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) పార్లమెంట్‌కు సమర్పించిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. పార్లమెంట్ ఆమోదం లేకుండానే ఇలా అదనపు ఖర్చులు చేస్తున్నారని సీబీటీడీ, రెవెన్యూ శాఖలపై కాగ్ విమర్శలు గుప్పించింది. పార్లమెంట్ నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే.. గత 9ఏళ్లలో రూ. 58,537కోట్లు రీఫండ్ వడ్డీ కోసం ఖర్చు చేశారని పేర్కొంది. ఇలా చేయడం వల్ల బడ్జెట్‌కు నష్టం కలిగే ప్రమాదం ఉందని ఆరోపించింది. అయితే సీబీడీటీ మాత్రం తాము ఆర్థికశాఖ అనుమతి తీసుకున్నట్లు చెబుతోంది.

## చట్టప్రకారమే నిధులిస్తాం!

రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు నేతృత్వంలో ప్రతినిధి బృందం భేటీ అయింది. పోలవరం ప్రాజెక్టుకు నిధులు, రెవెన్యూ లోటు భర్తీ, ప్రత్యేక ప్యాకేజీ అమలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జైట్లీ మాట్లాడుతూ.. లోటు ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లెక్కలకు వ్యత్యాసం వస్తోంది.

అవకాశం ఉన్నంత త్వరగా పూర్తిచేస్తాం అని జైట్లీ అన్నట్టు సమాచారం. పోలవరం, ప్రత్యేక ప్యాకేజీ అమలుచేసి తీరతామని ఆయన అన్నట్టు తెలుస్తోంది. ఆయనను కలిసిన వారిలో భాజపాకు చెందిన రాష్ట్ర మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు ఉన్నారు.

## జయ వీడియోపై ఎన్నికల కమిషన్ సీరియస్

రేకెత్తుతున్నాయి. వీడియో విడుదల అంశంపై పూర్తి నివేదికను అందజేయాలని తమిళనాడు ఎన్నికల కమిషన్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశించింది. కాగా, జయలలిత వీడియో ప్రసారాలను నిలిపివేయాలని ఆర్కే నగర్ ఉప ఎన్నిక రిటర్నింగ్ ఆఫీసర్ పత్రికలు, చానెళ్లను కోరారు. మరోవైపు జయ వీడియోపై ఓ పన్నీర్‌సెల్వం వర్గీయులు స్పందించారు. ఉప ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే దినకరన్ వర్గం వీడియోను విడుదల చేసిందని ఆరోపించారు. ఇన్ని రోజులుగా వీడియోను ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు.

## ప్రతిపక్ష పార్టీని అణచివేయాలని అధికార పార్టీ కుట్రలు

ఆకాంక్షిస్తున్నట్లు బొత్స తెలిపారు. ఇందుకు ప్రజా సంకల్ప యాత్రకు వస్తున్న స్పందనే నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా విశాఖ జిల్లా పెందుర్తి మండలం జెర్రిపోతులపాలెంలో దళిత మహిళపై జరిగిన ఘటనను బొత్స సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు.

***టీడీపీ పాలనలో దళితులపై వివక్ష***

పెందుర్తిలో మహిళపై జరిగిన ఘటన సభ్య సమాజం సిగ్గుపడేటట్లు, తలదించుకునేటట్లుగా ఉందని బొత్స సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణమే ప్రభుత్వం స్పందించి బాధ్యుతలపై చర్యలు తీసుకోవాల్సి ఉండగా, దోషులను రక్షించే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి కూడా దళితులపై వివక్ష చూపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అన్ని అంశాల్లో వివక్ష చూపుతున్నారని బొత్స మండిపడ్డారు. ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. తమ పార్టీ తరపున వాస్తవ పరిస్థితులు తెలుసుకోవడానికి ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేరుగు నాగార్జున, స్థానిక నాయకులను పెందుర్తి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలించాలని వైఎస్ జగన్ ఆదేశాలు ఇచ్చారన్నారు.

***ఆ మూడు అక్షరాలే..***

వైఎస్ఆర్ అనే మూడు అక్షరాలు ఇప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 9 కోట్ల మంది హృదయాల్లో చెరగని ముద్రగా ఉన్నాయని బొత్స సత్యనారాయణ అన్నారు. మహానేత ఆశయ సాధనకు ఆయన తనయుడు వైఎస్ జగన్ నాయకత్వంలో ఏర్పాటైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకత్వంతో కళకళలాడుతోందన్నారు.

రాష్ట్రానికి వైఎస్ జగన్‌తో మంచి భవిష్యత్తు ఉందని అందరూ నమ్ముతున్నారని తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా రాష్ట్ర ప్రజలంతా కూడా గమనిస్తున్నారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని అధికార పార్టీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా..దృఢ సంకల్పంతో వైఎస్ఆర్ స్ఫూర్తితో, ఆయన మాదిరిగా పాలనను మళ్లీ తీసుకురావాలని వైఎస్ జగన్ ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

## సేమ్ సీన్.. రిపీట్

వ్యాఖ్యల పట్ల ప్రధాని మోదీ స్పందించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. గందరగోళం నేపథ్యంలో సభను గురువారానికి వాయిదా వేశారు.

ప్రధాని మోదీని గౌరవిస్తామని, ఆయనకు ధైర్యం ఉంటే గుజరాత్ ఎన్నికల సమయంలో చేసిన వ్యాఖ్యలను సభలో చేయాలని, క్షమాపణలు చెప్పేందుకు ఆయనకు ఇబ్బందిగా తోస్తే, తాను గుజరాత్ ఎన్నికల కోసమే అలా చేసానని చెప్పాలని, తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రధాని పేర్కొవాలని ఎంపీ ఆజాద్ డిమాండ్ చేశారు. మరోవైపు మధ్యాహ్నం లోక్‌సభలో బిల్లులపై చర్చ జరుగుతున్న సమయంలో .. కాంగ్రెస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాల్సిందే



నెల్లూరు : ఏపీఎస్ఆర్టీసీ మనుగడ సాధించాలన్నా, కార్మికులకు ఉద్యోగంపై భరోసా నిలవాలన్నా సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాల్సిందేనని నాయకులు పేర్కొన్నారు. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) ఆధ్వర్యంలో ఆర్టీసీ ప్రాంగణంలో భారీ బహిరంగ సభ జరిగింది. రీజినల్ అధ్యక్షులు మాబూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. పద్మాకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నేషనల్ మజ్దూర్ యూనియన్ అన్ని విధాలా వైఫల్యం పొందిందన్నారు. కార్మికుల ప్రయోజనాలను గాలి కొదిలేసి యాజమాన్యం కొమ్ము కాస్తూ తన పబ్బం గడుపు కొంటోందని విమర్శించారు. కార్మికులకు న్యాయం జరగాలంటే ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించని పక్షంలో కార్మిక సంఘాలతో కలిపి సమ్మెకు సైతం వెను కాడమని హెచ్చరించారు. రీజినల్ గౌరవా ధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి మాట్లా డుతూ కార్మికులు ప్రభుత్యోగులుగా గుర్తింపు పొందాలంటే వారి కోసం పోరాడేది ఏకైక యూనియన్ ఈయూ మాత్రమేనన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మాజీ శాసనసభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడూ సిద్దంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ఈయూ నాయకుడు సోమశేఖరావు కుటుంబానికి తన వంతు సాయంగా రూ.లక్ష అందచేస్తున్నట్లు సభా ముఖంగా ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి బాబూ సామ్యుల్, ఉప ప్రధాన కార్యదర్శి ఆవుల ప్రభాకర్, చీఫ్ వైస్ ప్రసిడెంట్ పి.సుబ్రహ్మణ్యం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి. నారాయణరావు, నాయకులు నాగేశ్వరారావు, రీజినల్ కార్యదర్శి వి. శ్రీనివాసులరెడ్డి, అధిక సంఖ్యలో కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాగానే అండగా ఉంటా



అనంతపురం : అనంతపురం జిల్లాలో 40వ రోజు ప్రజాసంకల్పయాత్ర కొనసాగుతోంది. ఈ సందర్భంగా రైతుల దగ్గర నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగులు వరకూ రాజన్న తనయుడిని కలిసి తన సమస్యలను విన్నవించుకుంటున్నారు. ఇవాళ ఉదయం వెంకటాపురం క్రాస్ నుంచి వైఎస్ జగన్ పాదయాత్రను ప్రారంభించారు. దారి పొడువునా పలువురు జననేతను కలిసి తమ బాధలు చెప్పుకున్నారు. రెడ్డిపల్లిలో వైఎస్‌జగన్‌ను రైతులు కలిశారు.

పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వారందరికీ వైఎస్ జగన్ భరోసా కల్పించారు. అలాగే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు కూడా ఆయనను కలిశారు. ఎన్ని రకాల ఆందోళన చేసినా.. సర్కారు పట్టించుకోవడం లేదని మొరపెట్టుకున్నారు. అవుట్ సోర్సింగ్ పేరుతో సర్కారు తమ పొట్ట కొడుతోందని వాపోయారు. కార్మికుల బాధలు ఓపిగ్గా విన్న జగన్.. అధికారంలోకి రాగానే కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేస్తానని భరోసా ఇచ్చారు.

ఆ కుటుంబ పెద్దలిద్దరూ దివ్యాంగులే. అయినా పెన్షన్‌కు నోచుకోలేదు. ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు. దీంతో కుటుంబ పోషణ భారమై దిక్కుతోచని స్థితిలో పడ్డారు. తమ బాధలను ప్రజాసంకల్పయాత్రలో ఉన్న వైఎస్ జగన్ కలిసి చెప్పాలనుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆయన.. స్వయంగా వారి వద్దకు వచ్చి కలిసి, సమస్యపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము పడుతున్న బాధలను దివ్యాంగులు వివరించారు. అధికారంలోకి రాగానే.... అండగా ఉంటానని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు.

జగన్‌ను కలిసిన పార్టీ నేతలు

అనంతపురం జిల్లాలో ప్రజాసంకల్పయాత్ర చేస్తున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని బుధవారం పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నేత వైఎస్ వివేకానందరెడ్డి తదితరులు కలిశారు. పలువురు నాయకులు జననేతతో కొంత దూరం పాదయాత్రలో నడిచి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# దక్షిణ మండల పోటీలకు గీతం ఫుట్‌బాల్ జట్టు



సాగర్‌నగర్: ఈ నెల డిసెంబర్ 21 నుంచి 29వ తేది వరకు కేరళ లోని కాలికట్. విశ్వ విద్యాలయం పర్యవేక్షణలో జరగనున్న దక్షిణాది రాష్ట్రాల అంతర్ విశ్వవిద్యాలయ ఫుట్‌బాల్ (పురుషుల) పోటీలలో పాల్గొనే గీతం విశ్వ విద్యాలయం జట్టునుఎంపికచేసినట్లు స్పోర్ట్సు బోర్డుకార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు.

**గీతం ఫుట్‌బాల్ జట్టు...**

జట్టులో రోహిత్ అలాయ్‌సిస్ (కెప్టెన్), అనిరుద్ సంజయ్, హేమంతకుమార్, పి.రిష్ కుమార్, విక్రమ్ జీత్ సింగ్, ఎ.సూర్య ప్రకాష్, కె.సంజయ కృష్ణ ఎన్.వి.ఎస్.సాయి పటేల్, అసిమ్ మండల్ ,జి.శశాంక్ కుమార్, జగన్నాథ్ మాజీ, ఎస్.ఎస్.చౌరాసియి, పంకజ్ కుమార్ బెహరా, బి.హెచ్.మోహన కుమార్ రెడ్డి, దేశిక్ షిండే, ఆర్.ప్రకాశ్, ప్రతీక్‌ధాకా, కైలాష్ గురంగ్ సభ్యులుగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. జట్టు మేనెజర్‌గా డి.వంశీ కృష్ణ వ్యవహరిస్తారని తెలిపారు. ఈ నెల 23వ తేదీన గీతం జట్టు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం జట్టుతో తలపడుతుందని స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు.

# వాహనదారులు శబ్ద కాలుష్యం చేస్తే చర్యలు తప్పవు

- వాహనాలకు సైలెన్సర్లు మార్చితే కేసు నమోదు చేస్తాం
- సైలెన్సర్లు మార్చిన వాహనాలపై స్పెషల్ డ్రైవ్
- కంచరపాలెం ట్రాఫిక్ సి.ఐ జి .శ్రీనివాసరావు



విశాఖపట్నం : నగరంలో ద్విచక్ర వాహనాలకు వాహనంతో వచ్చే సైలెన్సర్లు మార్చి పెద్ద శబ్దాలు చేస్తున్న సైలెన్సర్లు తమ వాహనాలకు అమర్చి శబ్దకాలుష్యం చేస్తున్న పలు వాహన దారులపై కంచరపాలెం ట్రాఫిక్ సి.ఐ జి .శ్రీనివాసరావు కేసులు నమోదు చేసి అపరాధరుసుం విధించారు . ఈమేరకు బుదవారం ఉదయం స్థానిక బిర్ల కూడలి వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఆయన వాహనాలకు సైలెన్సర్లు మార్చిన వారికి కొంత సమయమిచ్చి కంపిని ఇచ్చిన సైలెన్సర్లు అమర్చు కోవాలని సూచించారు. అలాచేయని కొంతమంది వాహనదారులకు అపరాధరుసుం విధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలకు కంపెనీ ఇచ్చిన సైలెన్సర్లు మార్చి శబ్దకాలుష్యం చేసే సైలెన్సర్లు అమర్చి శబ్ద కాలుష్యంనకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అటువంటి వారిని గుర్తించే విధంగా నిత్యం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలియజేశారు. విధిగా వాహనాలకు సంబందించి కంపెనీ వారు ఇచ్చిన సైలెన్సర్‌లు మత్రమే వినియోగించు కోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# వర్సిటీలో ఎల్‌ఎల్‌ఆర్ మేళా

ప్రారంభించిన వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



విద్యార్థులకు ఎల్‌ఎల్‌ఆర్‌లు అందిస్తున్న వీసీ జి.నాగేశ్వర రావు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఎల్‌ఎల్‌ఆర్ మేళాను నిర్వహించారు. బుధవారం ఉదయం ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్‌ఎల్‌ఆర్ మేళాను ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు ప్రారంభించారు. విద్యార్థులు వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా లైసెన్స్‌ను కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల వద్దకే సేవలు అందిస్తున్న ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌ను సేవలను అభినందించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రీ దేవి, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ప్రమీల దేవి, ఆచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో బాలికా విద్య కీలకంగా మారుతోంది

ఐసిపిహెచ్‌డి సదస్సులో రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి




సదస్సు సంచికను విడుదల చేస్తున్న రెక్టార్ ఆచార్య కె.గాయిత్రీ దేవి

ఆంధ్రాయూనివర్శిటీ : దేశం అభివృద్ధి సాధించడంలో బాలికా విద్య కీలకంగా మారుతోందని ఏయూ రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి అన్నారు. బుధవారం ఉదయం ఆంధ్రవిశ్వవిద్యాలయం గణాంక శాస్త్రం(స్టాటస్టిక్స్) విభాగం, ఇండియన్ అసోసియేషన్ ఫర్ ద స్టడీ ఆఫ్ పాపులేషన్ (ఐఏఎస్‌పి) సంయుక్తంగా నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు 'పాపులేషన్, హెల్త్ అండ్ డెవలప్‌మెంట్' ను ఆమె ప్రారంభించారు. ఐఏఎస్‌పి 38వ వార్షిక సమ్మేళనంలో భాగంగా ఈ సదస్సును నిర్వహించడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి కాలంతో పాటు మారిపోతోందన్నారు. గత మూడు దశాబ్దాలుగా మహిళా విద్య ఆవశ్యకత పెరిగిందన్నారు. పేద కుటుంబాల ఆరోగ్యం, వసతులు, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని రాష్ట్రాలలో చిన్నారులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారన్నారు. అరక్షిత మంచినీరు, దిగజారిన పారిశుధ్యం పెను సమస్యలకు కారణంగా నిలుస్తోంది. స్త్రీ పునరుత్పత్తి, ఆరోగ్య సమస్యలు, వృద్ధుల ఆరోగ్యం సవాళ్లుగా నిలుస్తాయన్నారు. ఆరోగ్యానికి ఉపకరించే యోగ విద్యను పాఠశాల విద్యలో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా మానవుల ఆలోచనలు, జీవన సరళి మారుతుందన్నారు. దేశ ప్రతిష్టను పూర్వవైభవాన్ని తీసుకువచ్చే విధంగా కృషిజరగాలని సూచించారు.

ఐఏఎస్‌పి అద్యక్షులు డాక్టర్ యు.వి సోమయాజులు మాట్లాడుతూ వైద్యఖర్చుల్లో 62 శాతం వరకు ప్రజలే తమ సొంత ఆదాయం నుంచి చెల్లించడం జరుగుతోందన్నారు. చైనా మనకేంటే 5.6 శాతం, అమెరికా 125 శాతం అధికంగా వైద్యానికి ఖర్చుచేస్తోందన్నారు. దేశంలో వైద్య రంగం 83 మిలియన్ డాలర్లకు విస్తరించిందన్నారు. జీవన నైపుణ్య శిక్షణ అందిండం నేడు ఎంతో అవసరమన్నారు. అసమానతలు నేటికీ పరిష్కారం కాకుండా మిగిలిపోతున్నాయన్నారు. వీటికి పరిష్కారం చూపుతూ సుస్థిర ప్రగతిని సాధించాల్సిన అవసరం ఉందన్నారు.

సదస్సు జనరల్ చైర్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ శాస్త్రవేత్తలకు పూర్తి స్వేచ్ఛ, నిబంధనలలో సరళతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏయూలో సదస్సు నిర్వహణకు ఐఏఎస్‌పి మంచి అవకాశాన్ని కల్పించిందన్నారు. 1951లో ఏయూ స్టాటస్టిక్స్ విభాగం ప్రారంభించామని, ఆచార్యులు పేటెంట్‌లను సైతం కలిగి ఉన్నారన్నారు. ఐఏఎస్‌పి ఉపాద్యక్షుడు కె.వి.ఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సదస్సులో 350 పరిశోధన పత్రాలు వచ్చాయని, వీటిలో 118 ఎంపిక చేసామన్నారు, 130 పోస్టర్లను ప్రదర్శిస్తారన్నారు. యుఎన్‌ఎఫ్‌పిఏ అసిస్టెంట్ రిప్రజెంటేటివ్ డాక్టర్ వెంకటేష్ శ్రీనివాసన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకువేల కోట్లు కేటాయింపులు జరుపుతున్నా, పరిశోధనలకు చేసే కేటాయింపులు కేవలం లక్షల్లో ఉంటున్నాయన్నారు. ఇవి మరింత పెరగడం ఎంతో అవసరమన్నారు.

కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు, ఐఏఎస్‌పి కార్యదర్శి డాక్టర్‌పి.మోహన్ చంద్రన్‌నాయర్, కార్యదర్శి సురేష్ శర్మ తదితరులు ప్రసంగించారు.



టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం జర్జంగిలో క్రిస్టియన్ సోదరులుకు చంద్రన్న క్రిస్మస్ కానుక అందజేసిన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరియు నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, శ్రీకాకుళం జేసీ చక్రధరబాబు



మురళినగర్ వైభవ వేంకటేశ్వర స్వామిని బుధవారం రాజ్యసభ సభ్యులు విజియా సాయి రెడ్డి సతీమణి సునంద విజియసాయిరెడ్డి స్వామిని దర్శించి పూజాది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములోని ఆలయ అర్చకులు శేషచార్యాలు పూజాది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బాల చెన్నయ్య మరిము ఉత్తరనియోజక వర్గం సమన్వయ కర్త సనపల చంద్రమౌళీ వైఎస్‌ఆర్‌సీపీ ప్రచార అధ్యక్షులు రవి రెడ్డి, బీసీ సంఘం నాయకులు ఫక్కి దివాకర్. ప్రచార కమిటి సభ్యలు యస్.రాము తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి కృష్ణాపురం గోశాలలో గోఆధారిత ఉత్పత్తులు లభ్యం



సింహాచలం : గోమాత వ్యర్థం నుండి తయారయ్యే పిడకలు, పేడ ప్రమిదలు, నెయ్యి మొదలగు వస్తువుల గోఆధారిత ఉత్పత్తులు విక్రయకేంద్రం సింహాచలం దేవస్థానంకు చెందిన కృష్ణాపురం గోశాలలో కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుతరామచంద్రమోహన్ ప్రారంభించారు. హోమం సామగ్రి (రాగివి) ఒకటి రూ.700, దేశవాళి ఆవు నెయ్యి 1/4కేజీ రూ.400/-, దేశవాళి ఆవు పేడ పిడకలు 1/2కేజీ(30నెం) రూ.60/-, ఆవుపేడ ప్రమిదలు 1/2కేజీ (33నెం) రూ. 60/-, పిడకలు నుండి లభ్యమయ్యే కచ్చిక 100గ్రాములు రూ.20/-, గోమూత్రం 1లీటరు రూ.రూ.10/-లని ధరలను నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు . మొదటిగా మాజీ ఎమ్మెల్యే పి. శేషుమాంబ దంపతులు కొనుగోలు చేసారు. అనంతరం కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ తల్లి తర్వాత తల్లి స్థానాన్ని ఇచ్చి "గోమాత" అని గౌరవంగా పిలుస్తూ పూజిస్తారన్నారు. గోవుపేడ, మూత్రం ద్వారా తయారయ్యే మందులతో ఉదరకోశ వ్యాధులను నయం చేయవచ్చు. ఇళ్ళను,వాకిళ్ళను ఆవుపేడతో అలికితే. పొగొట్టేది,మనకి జ్ఞానం ఇచ్చేది ఇదే. మీరు జాగ్రత్తగా గమనిస్తే, చిన్న పిల్లలకు చదువు దగ్గర నుండి,సంపద(ధనము) దగ్గర నుండి, పెద్దలకు మొక్షము వరకు, దక్షిణా మూర్తి ఇవ్వలేని సంపద,విద్య లేనేలేదు. యజ్ఞకుండం నుండి వెలువడే ఆవిరులు, పొగల ద్వారా సూక్ష్మమైన రసాయన పదార్థపు అణువులు, భస్మం మనిషి దేహాన్ని చేరి దీర్ఘకాలంగా బాధిస్తున్న కంటి వ్యాదుల్ని, తలనొప్పుల్ని, పార్శవపు భాషలోని ఏ పదమూ వ్యర్థం కాదు. దీన్నే కాళిదాసు. వాగర్థావివ సంపృక్తౌ వాగర్థప్రతిపత్తయే జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ. అని చెప్పాడని గుర్తు చేశారు.

# ఏయూ తెలుగు మీడియం నూతన తరగతులు వెంటనే ప్రారంభించండి



విశాఖపట్నం: ఆంధ్రాయూనివర్శిటీ తెలుగు మీడియం ప్రైమరీ విభాగంలో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సిఆర్‌పిఎఫ్ వివిధ రూపాల్లో చేపట్టిన నిరసనలు, విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావుల దృష్టికి పురాతన క్లాస్‌రూమ్‌లు, నీటి సరఫరాలేమి, సరిపడినన్ని మరుగుదొడ్లుతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గత ఏడు నెలల క్రితం ఫోరం అధ్యక్షుడు గొండు శీతారాం నేతృత్వాన విశాఖజిల్లా ఫోరం సభ్యులు ఒక నివేదిక రూపంలో అందించారు. దీనికి స్పందించిన ఆంధ్రాయూనివర్శిటీ అధికారులు ఏయూ ప్రైమరీ పాఠశాలలో మరమ్మతులతో పాటు కొత్త భవనంతో పాటు విద్యార్థులకు సరిపడా మౌలిక సదుపాయాలు, మరుగుదొడ్లు, ఇతర సదుపాయాలను కల్పించేందుకు యాజమాన్యం, పన్నెండు లక్షల రూపాయలు పైబడి మొత్తాని కేటాయించి త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధమైనందున బుధవారం సిఆర్‌పిఎఫ్ సభ్యులు ఏయూ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావును కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. నూతన పాఠశాలలను త్వరితగతిన ప్రారంభించి విద్యార్థులకు తరగతి గదులు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఏయూ తెలుగు మీడియం, ప్రైమరీ పాఠశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు పూర్తిగా అధ్యయనం చేసి ఓ నివేదికను అందించడంలో ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం కృషి ప్రశంసనీయమైనదన్నారు. ఈ నివేదికను ఆధారం చేసుకునే తమ విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ విభాగం అధికారుల సమన్వయంతో పాఠశాల నూతనంగా చక్కదిద్దుకుని ప్రారంభించేందుకు సిద్ధంగా వున్నామన్నారు.

# సింహాద్రినాథుని హుండీ ఆదాయం రూ.60.13లక్షలు



సింహాచలం : సింహాద్రినాథుని హుండీ ఆదాయం రూ. 60,13,154లక్షలు లభించింది. భక్తులు స్వామివారిపై ఉన్న భక్తీ కొలది ముడుపులు, కానుకలు, మొక్కుబడుల రూపంలో బంగారం 28.9 గ్రాములు, వెండి 4కేజీల404గ్రాములు 16రోజులకు. స్వామి వారికి సమర్పించారని కార్య నిర్వాహణా ధికారి కోడూరి అచ్చుత రామ చంద్రమోహన్ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బందితో పాటు శ్రీహరి, శ్రీహరి సేవా సంస్థలు పాల్గొన్నాయి.

# దీనబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

యలమంచిలి రూరల్ : రైతులు దీనబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగ నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది రైతుల పంటకు గిట్టుబాటు ధర రాకపోతే తమ ఉత్పత్తులను వ్యవసాయశాఖ గోదాములో ఉంచి వాటిపై రుణసదుపాయం పొందవచ్చుని తెలిపారు. ఉంచిన సరుకు విలువలో 75శాతం లేదా గరిష్టంగా రూ.2లక్షలు వరకు రుణం పొందవచ్చునన్నారు. కనీసం భూమిని కూడా తనఖా పెట్టాల్సిన అవసరం లేదన్నారు.




విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు

# కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందిచుకోవాలి

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహనరావు

ఆంధ్రాయూనివర్శిటీ : విద్యార్థులు తమ కళాశాల స్థాయిలోనే కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపొందించుకునే ప్రయత్నం చేయాలని ఏయూ ఆర్ట్స్‌కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రామ మోహన రావు అన్నారు. బుధవారం ఉదయం ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం సమావేశ మందిరంలో గత నెలరోజులుగా రాష్ట్ర ఉన్నత విద్యామండలి, బ్రిటీష్ కౌన్సిల్ నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు.

అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను కలిగి ఉంటే వారి వ్యక్తిత్వ వికాసం మెరుగవుతుందన్నారు. తద్వారా ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయగలరన్నారు. కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం నోడల్ అధికారి ఆచార్య జి.సుధాకర్, ఏయూ సాఫ్ట్‌స్కిల్స్ శిక్షకుడు చల్లా క్రిష్ణవీర్ అభిషేక్, మాస్టర్‌ట్రైనర్ పద్మజా మెహ్రా తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయభాను సంపాదకీయం

# అలరించిన భాషాపండగ

42 దేశాల నుంచి తరలివచ్చిన తెలుగు భాషాభిమానులు, తెలుగునేల నలుచెరుగులా తరలివచ్చిన భాషాప్రేమికులకు ఇదొక భాషా పండుగ. గతంలో ఎప్పుడూ ఎక్కడా జరుగని రీతిలో తెలుగు అక్షరానికి పట్టం కట్టిన ఈ సభలను నూటా పది దేశాల్లోని తెలుగువారంతా వీక్షించి పులకించిపోయారు. ఇలా చరిత్రాత్మకంగా జరిగిన సభలను కూడా స్వీయమానసిక ధోరణులు, ఈర్ష్యాద్వేషాలతో కొందరు నిరసన రాగా లు తీసినా అవన్నీ పిల్లి శాపనార్థాలుగానే మిగిలిపోయాయి. దేశ భాషలందు కాదు, విశ్వభాషలందు తెలుగు లెస్స అని చాటుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఐదురోజులు జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతమయ్యాయి. తెలుగువారైన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా ఈ నెల 15న వైభవోపేతంగా ప్రారంభమైన తెలుగు మహాసభలు, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ రాకతో అంగరంగ వైభవం గా ముగిశాయి. దేశవిదేశాల నుంచి వేలాదిగా తరలివచ్చిన తెలుగు భాషాభిమానుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. తెలుగు భాషావికాసం పట్ల అందరి మదిలో భరోసా నింపాయి. ఇలా పల్లె నుంచి పట్నం దాకా, బడి నుంచి విశ్వవిద్యాలయం దాకా తెలుగు భాషా ఉత్సవాలు విద్యార్థుల్లోనే కాదు, పండితుల నుంచి పామరులదాకా అమ్మ భాష తెలుగు గొప్పతనాన్ని గానం చేయటం, ఓ పండుగ వాతావరణం ఏర్పడటం తెలుగు భాషకు దక్కిన గొప్ప గౌరవం. అమ్మ భాషగా తెలుగుకు ఆధునికాభివృద్ధి క్రమంలో ప్రమాదం పొంచి ఉందన్న అనుమానా లు, భయాందోళనల మధ్య తెలంగాణ ప్రభుత్వం తెలుగు భాషకు పల్లకి కట్టి సమున్నతంగా ఎత్తిపట్టడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. భాషాభివృద్ధి వికాసం కోసం రాష్ట్ర ప్రభు త్వం తీసుకున్న చరిత్రాత్మక గొప్ప నిర్ణయంగా భాషాభిమానులంతా కొనియాడుతున్న తీరుతో ప్రభుత్వ కృషికి ఫలితం దక్కిందన్న ఆనందం వ్యక్తమవుతున్నది. తెలుగు భాషా వికాసం కోసం క్రమం తప్పకుండా ఏడాదికోసారి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహిస్తామని ముఖ్యమం త్రి కేసీఆర్ ప్రకటించడం ఈ మహాసభల విజయాన్ని చాటిచెబుతున్నది. ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహణ ఎంత వైభవోపేతంగా జరిగాయో, ఈ ఐదు రోజు ల్లో ఏడు వేదికల్లో జరిగిన సాహిత్య, కవితాగోష్టులు అంతకన్నా అర్థవంతంగా సాగాయి. ఒక్కో వేదికలో ఒక ప్రక్రియపై చర్చాగోష్టులు, ఆ ప్రక్రియలో రావాల్సిన మార్పులు, నవీన జీవనా వసరాలకు అనుగుణంగా రావాల్సిన మార్పులు, అందులో తెలుగు భాషా వికాసానికి వేయాల్సిన పునాదుల గురించి చర్చలు, అవగాహ నా పత్రాల సమర్పణలు సాగాయి. ముఖ్యంగా ఇంది రా ప్రియదర్శిని ఆడిటోరియంలో జరిగిన బృహ త్ కవి సమ్మేళనాలు కవిత్వానికి పల్లకి కట్టి నవ్యగీ తం పాడాయి. సారస్వత పరిషత్తు హాల్‌లో జరిగిన అవధాన ప్రక్రియ శతావధానంతో హిమగిరుల ఉన్నత శిఖరాలను తాకింది. అలాగే కథ, నవల, పాట తెలంగాణ సమాజంలో ఆయా సందర్భాల్లో నిర్వహించిన పాత్ర, వాటి ఔన్నత్యాలపై ఉన్నతమై న రీతితో చర్చలు, అవగాహనా తరగతులు జరిగా యి. ముఖ్యంగా రాష్ట్రసాధన ఉద్యమంలో పాట నిర్వహించిన పాత్రకు సాహితీకారులు కీర్తి కిరీటాన్ని తొడిగారు. ఇదిలా ఉంటే మున్నెన్నడూ లేని విధంగా ఈ సభల్లో సామాన్య ప్రజలు, భాషాభిమానులు మొదలు ముఖ్యంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. దానికి అవసరమైన ఏర్పాటు చేయటం ముదావహం. ప్రభుత్వం తీసుకున్న ఈ ఏర్పాట్లతో సమాజంలోని అన్నివర్గాల ప్రజలు తెలుగు మహాసభల్లో పాల్గొనటానికి అవకాశం ఏర్పడింది. దీంతో ఈ తరానికి తెలుగు భాషా ఔన్నత్యాన్ని వివరించి, దాని గొప్పతనాన్ని చాటిచెప్పింది. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన అతి పురాతన, అందమైన భాష తెలుగు. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్‌గా పేరుగాంచిన తెలుగు భాషకు రాజుల కాలం నుంచీ ఆంగ్లేయుల పాలనదాకా పట్టం గట్టారు. ఆధునిక ప్రజాస్వామిక కాలంలో ప్రాంతీయ ఆధిపత్యాలు, వివక్షల నేపథ్యంలో తెలంగాణ ప్రాంతంగా, భాషా యాసగా నిరాదరణకు లోనైంది. ఈ వివక్షా, అణచివేతల్లోంచి భాషా పునాదిగా పురుడు పోసుకున్న ఉద్యమం రాష్ట్రావతరణకు కారణమైంది. సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ఆవిష్కృతమైన రాష్ట్రంలో ఓ చారిత్రక అవసరంలో, సందర్భంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగటం హర్షణీయం. 42 దేశాల నుంచి తరలివచ్చిన తెలుగు భాషాభిమానులు, తెలుగునేల నలుచెరుగులా తరలివచ్చిన భాషాప్రేమికులకు ఇదొక భాషా పండుగ.

# పాఠశాలలకు బాంబు బెదిరింపు

జగిత్యాల: జగిత్యాల జిల్లా కేంద్రంలో పలు ప్రైవేటు పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. పట్టణంలోని కొన్ని పాఠశాలల్లో బాంబులు ఉన్నట్టు ఆయా యాజమాన్యాలకు బెదిరింపు ఫోన్‌కాల్స్ రావడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు పాఠశాలల్లో చిన్నారులను బయటకు పంపి బాంబు నిర్వీర్య బృందాలతో తనిఖీలు చేపడుతున్నారు.

# భారత క్రికెట్ జట్టులో ఇతడే ప్రాంక్‌స్టర్

## వన్డే, టీ20ల కంటే టెస్టులు ఆడటమే ఇష్టం



దిల్లీ: భారత క్రికెటర్ గౌతమ్ గంభీర్ టీమిండియాలో ప్రాంక్‌స్టర్ ఎవరో చెప్పేశాడు. అంతేకాదండోయ్ డ్రస్సింగ్ రూమ్ విశేషాలు, అభిమాన ఆటగాడితో పాటు కొన్ని అనుభవాలను అభిమానులతో పంచుకున్నాడు.

భారత డ్రస్సింగ్ రూమ్‌లో ప్రాంక్‌స్టర్ ఎవరంటే.. హర్భజన్ సింగ్. ఇందులో ఎలాంటి సందేహం లేదు. అతడో రాక్‌స్టార్. భజ్జీతో ఉంటే మనకు సమయమే తెలియదు.

అసలు బోర్ కొట్టదు. జోక్స్ చెబుతూ, సహచర ఆటగాళ్లను ఆటపట్టిస్తూ ఎంతో సరదాగా ఉంటాడు. యువరాజ్‌తో మరి కొంతమందితో పోల్చినా డ్రస్సింగ్ రూమ్‌లో భజ్జీనే ది బెస్ట్ అని గౌతి తెలిపాడు. 2009లో న్యూజిలాండ్‌తో నేపియర్‌లో జరిగిన టెస్టులో నేను చాలా ఎక్కువ సమయం బ్యాటింగ్ చేశాను. అంత సమయం బ్యాటింగ్ చేస్తానని ఎప్పుడూ వూహించలేదు. ఈ మ్యాచ్‌లో నేను 137 పరుగులు చేశాను. నా ఈ ప్రదర్శన ఎప్పటికీ మరిచిపోలేను అని వివరించాడు.

ఎప్పటికీ టీమిండియా తరఫున ఆడాలనే కోరుకుంటాను. ఒకరి కోసం బ్యాటింగ్ చేయాలని నేనెప్పుడూ అనుకోను. రాహుల్ ద్రవిడ్‌తో కలిసి ఆడటమంటే చాలా ఇష్టం. మైదానంలో ప్రశాంతంగా, సహనంగా ఎలా ఉండాలో ద్రవిడ్‌ను చూసే నేర్చుకున్నా. టెస్టు ఫార్మాట్‌లో రాణించాలంటే ఇది ఎంతో అవసరం. వన్డేలు, టీ20లు ఆడటం కంటే నాకు టెస్టులు ఆడటమే ఇష్టం అని బ్రేక్‌ఫాస్ట్ విత్ ఛాంపియన్స్ వెబ్ సిరీస్ ద్వారా గౌతి అభిమానులతో పంచుకున్నాడు.

ప్రస్తుతం గౌతి రంజీ ట్రోఫీలో దిల్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. బెంగాల్‌తో జరిగిన సెమీఫైనల్లో గౌతి శతకంతో రాణించాడు. దశాబ్దం తర్వాత దిల్లీ జట్టు రంజీ ట్రోఫీ ఫైనల్‌కు దూసుకెళ్లిన సంగతి తెలిసిందే.



# మరో రికార్డుకు కూతవేటు దూరంలో ధోని..



న్యూఢిల్లీ : టీం ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోని కెప్టెన్‌గా వైదొలిగినా.. వికెట్ కీపర్‌గా, బ్యాట్స్‌మెన్‌గా జట్టులో రాణిస్తున్నాడు. ఇప్పటికే ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న ధోని మరో అరుదైన రికార్డుకు కూతవేటు దూరంలో ఉన్నాడు. అత్యధిక వికెట్లు తీసిన వికెట్ కీపర్ లేదా ఫీల్డర్‌గా నిలిచేందుకు ధోని మరో మూడు వికెట్లు తీయాల్సి ఉంది. ప్రస్తుతం ఈ రికార్డు దక్షిణాఫ్రికా ఆటగాడు ఏబీ డివిలియర్స్ పేరిట ఉంది. డివిలియర్స్ 72 వికెట్లతో తొలిస్థానంలో ఉండగా.. ధోని 70 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. అయితే శ్రీలంకతో జరిగే టీ-20 సిరీస్‌లో ధోని ఈ రికార్డును సాధించే అవకాశం ఉంది.

బరాబతి స్టేడియంలో భారత్-శ్రీలంక మధ్య తొలి టీ-20 మ్యాచ్ జరుగనుంది. బరాబతిలో అంతర్జాతీయ మ్యాచ్ జరిగి చాలా కాలం అయింది. దీంతో ధోని బుధవారం ఉదయం పిచ్‌ను బరాబతి పిచ్‌ను పరిశీలిస్తూ కనిపించాడు. గతంలో భారత్-శ్రీలంక మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌కి ముందు కూడా ధోని అక్కడ పిచ్‌ను పరిశీలిస్తున్న ఫొటో వైరల్ అయిన విషయం తెలిసిందే.

# రైల్వే బయో టాయిలెట్ల దుర్గంధంపై 2 లక్షల ఫిర్యాదులు



న్యూఢిల్లీ: 2016-2017 సంవత్సరంలో రైళ్లలో బయో టాయిలెట్లు దుర్గంధంగా మారాయని రెండులక్షల మంది ప్రయాణికులు రైల్వేశాఖకు ఫిర్యాదు చేశారు. రైళ్లలో కొత్తగా ఏర్పాటు చేసిన బయో టాయిలెట్ల నిర్వహణ సరిగా లేదని దీనివల్ల తీవ్ర దుర్గంధం వెలువడుతుందని ప్రయాణికులు ఫిర్యాదులు చేశారని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా మంగళవారం లోక్ సభకు తెలిపింది. 32 కోచింగ్ డిపోల్లో ఆడిట్ చేసిన 613 రైళ్లలో 160 రైళ్లకు బయో టాయిలెట్లు లేవు. మిగిలిన 453 రైళ్లలో ఉన్న బయో టాయిలెట్లలో 1,99,689 బాగా లేవని ఫిర్యాదులు వచ్చాయి. 16,375 టాయిలెట్ల నుంచి దుర్గంధం వెలువడుతుందని, 11,462 టాయిలెట్ల నిర్వహణ సజావుగా లేదని ఫిర్యాదులు వచ్చాయి. 2014-2015, 2016-2017 మధ్యకాలంలో ఆడిట్ నివేదికను రైల్వేమంత్రిత్వశాఖ పార్లమెంటులో సమర్పించింది.

## సమకాలీన సమయం

# మంచి మాట

మంచి మాట మహాత్ముల లక్షణం
మంచిగా మాట్లాడు, ప్రేమతో మాట్లాడు
సహృదయంతో, ఓదార్పునిస్తూ మాట్లాడు
చల్లని వెన్నెలలా
స్వాంతన కలిగించే మందులా
గిలిగింతలు పెట్టి తొలకరి జల్లులా
ప్రేమగా, ఆనందంగా
పరులకు సంతోషానిచ్చే విధంగా
మన పలుకులు వుండాలి
పదునైన ఆయుధంతో
తుట్లు పొడిచేలా వచ్చే మాటలు
వినాశ హేతువు, విధ్వంస కారకం

...కవితా రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

# పంచాంగం

మాసం : ధనుర్మాస ; తిథి : తదియ సా.5.14; ఉత్తరాషాడ మ.2.32; వ.రా.6.54ల 8.38. | గురువారం 21-12-2017

**మేషం** : బ్యాంకు వ్యవహారాల్లో మెళకువ అవసరం. ప్రతీ పనిలోను ధైర్యంతో ముందుకు వెళతారు. ఆర్థికంగా బాగానే ఉంది. చిన్న పెద్ద వ్యాపారస్థులకు లాభదాయకం. కుటుంబ వ్యవహారం నందు కొన్ని ఇబ్బందులు ఎదురౌతాయి. రుణము వలన సంతోషం కలుగను.

**మిథునం** : మీ విద్యార్థులు పైచదవులు గురించి ఆలోచనలు ఒక కొలిక్కి వస్తాయి. పుర్వానుభవంతో నిర్ణయాలు తీసకుంటారు.

**కర్కాటకం** : సహోద్యోగుల కారణంగా అధికారులతో మాట పడవలసివస్తుంది. తప్పనిసరి చెల్లింపుల వల్ల ఇబ్బందు లెదుర్కుంటారు. స్త్రీలకు ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కలుగుతుంది. రాజకీయనాయకులకు ప్రయాణాలలో మెళకువ అవసరం.

**సింహం** :ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ అభివృద్ధికి ఉపయోగపడేటువంటి స్నేహితులు మీకు కొత్తగా పరిచయం అవుతారు. పుణ్యక్షేత్రాలను సందర్శిస్తారు. విద్యార్థులకు ధ్యేయం పట్ల ఏకాగ్రత, పరిస్థితుల అనుకూలతలు ఉంటాయి. రాజకీయ పారి శ్రామిక రంగాల వారికి అనూహ్యమైన అవకాశాలు దక్కు తాయి.

**కన్య** : ఫైనాన్స్ వ్యాపారస్థులకు ఖాతాదారుల నుండి ఒత్తిడి పెరుగుతుంది. మీ వాహనం ఇతరులకిచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. ఖర్చులు అధికమవుతాయి. పాతరుణాలు తీర్చడంతో పాటు విలువైన పరికరాలు అమర్చుకుంటారు. వైద్య, ఇంజనీరింగ్ రంగాల్లో వారికి ఒత్తిడి పెరుగుతుంది. ప్రేమికుల మధ్య అనుమానాలు తొలగిపోతాయి.

**తుల** : కుటుంబీకులతో కలిసి విందు వినోదాల్లో పాల్గొంటారు. మీ శ్రీమతి ప్రోత్సాహంతో ఒక శుభకార్యానికి యత్నాలు మొదలెడతారు. ఆర్థిక లావాదేవీల్లో ఒత్తిడి, హడావిడి అధికంగా ఉంటాయి. ఖర్చులు పెరగటంతో చేబదుళ్లు తప్పవు. స్త్రీల ఏమరుపాటుతనం వల్ల విలువైన వస్తువులు చేజార్చుకునే అవ కాశం ఉంది. పాతరుణాలు తీర్చడంతో పాటు విలువైన పరికరాలు అమర్చు కుంటారు.

**వృశ్చికం** : ఆర్థికంగా కొంత పురోగతి సాధిస్తారు. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. రాబడికి మించి ఖర్చులు అధికం అవుతాయి. ఒప్పందాలు, హామీలకు సంబంధించిన విషయాల్లో పునరాలోచన అవసరం. మీ కార్యక్రమాలు వాయిదా వేసుకోవలసి వస్తుంది. బంధువుల రాక అధికమవుతుంది. చేపట్టిన పనులు మొక్కుబడిగా పూర్తి చేస్తారు.

**ధనుస్సు** : కోర్టు వ్యవహారాలలో ప్లీడర్ల ధోరణి ఆందోళన కలిగిస్తుంది. కాంట్రాక్టర్లు పనివారలవల్ల సమస్యలకు, ఇబ్బందికి లోనవుతారు. చేపట్టిన పనిలో కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తి కానరా గలదు. బంధువుల రాకవల్ల ఊహించని ఖర్చులు పెరుగుతాయి. సహోద్యోగులతో అభిప్రాయ బేధాలు తలెత్తే ఆస్కారం ఉంది, జాగ్రత్త వహించండి.

**మకరం** : చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. నిరుద్యోగులు ప్రకటనలపట్ల అప్రమత్తంగా ఉండటం మంచిది. వస్త్ర, ఫ్యాన్సీ, స్టేషనరీ వ్యాపారులకు పురోభివృద్ధి. మీ ఆలోచనలు, పథకాలు గోప్యంగా ఉంచండి. విద్యార్థులకు నూతన పరిచయాలు, వాతావరణం ఆందోళన కలిగిస్తుంది. సిమెంటు, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు లాభదాయకం.సిమెంటు, ఐరన్ వ్యాపారస్తులకు అనుకూలమైన కాలం. నూతన పరిచయాలు విస్తరిస్తాయి.

**కుంభం** : విద్యార్థులకు శుభప్రయం, రాజకీయ నాయకులకు సన్మానాలులు సత్కారాలు జరుగును. సినీ రంగ కళాకారులకు మంచి ఉత్సాహంగా ఉంటుంది. వృత్తి విద్యార్థులకు గుర్తింపు దొరకుతుంది. మీలో కొంత మార్పు వస్తుంది. మీ ఔదార్యాన్ని కొంతమంది దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు.

**మీనం** : మనో ధైర్యంతో మీ పనులు మీరు స్వయంగా పూర్తిచేసుకుంటారు. ఎదుటి వారి సలహాలు మీరు పాటించరు. స్నహితులతో కలిసి విందు, వినోదాల్లో పాల్గొంటారు. కార్యశిద్ధి కలుగును. ఆదాయానికి మించి ఖర్చులుంటాయి. పెద్దల ఆరోగ్యంలో మెళకువ అవసరం. వాతావరణంలోని మార్పు రైతులకు ఆందోళన కలిగిస్తుంది.

# సాయిబాబా చిన్న కథలు



## ప్రథమ బడి

ఒక దినము అతని తల్లి ఏడుస్తూ చెరసాలలో ఉన్న కుమారుని దగ్గరకు వెళ్లింది. ఆమె కటకటాల వద్దకు రాగానే కుమారుడు తన రెండు చేతులను కటకటాలనుండి పోనిచ్చి, ఆమె గొంతు పట్టుకున్నాడు. కోపంతో రక్షక భటులు ఆమెను పట్టుకుని లాగారు. అప్పుడతడు అయ్యా! నన్ను ఈ స్థితికి తీసుకొచ్చినది ఆమె. ఇందుకు ఆమెకు మరణమే శిక్ష. నేను దొంగగా మారడానికి ఈ విధమైన శిక్షను అనుభవించడానికి కారణము ఈమే. చిన్నతనములో నాకు తెలిసీ తెలియని వయస్సులో చేసిన దొంగతనములకు నన్ను శిక్షించి , సరైన మార్గములో పెట్టడానికి బదులు ఉపేక్షించింది. సన్మార్గంలో పుత్రులను పెంచడం తల్లి బాధ్యత, కర్తవ్యము. దానినామె నిర్లక్ష్యము చేసి నా జీవితమునే నాశనము చేసింది'' అని పోలీసులకు చెప్పి దుఃఖించాడు.

అందువలననే స్వామి " తల్లి బడి ప్రథమ బడి" అంటారు.

## తల్లి దృష్టి

కురుక్షేత్ర యుద్ధానంతరం నూర్గురు కుమారులను కోల్పోయి పరితపిస్తున్న గాంధారి, ధృతరాష్ట్రులను పలుకరించే నిమిత్తమై శ్రీకృష్ణుడు వారి దగ్గరకు వెళ్లాడు. గాంధారి, శ్రీకృష్ణుని చేతులను పట్టుకుని, ఒక వైపు దుఃఖంతో, మరొకవైపు క్రోధంతో "కృష్ణా! నీ కెందుకింత పక్షపాతము? ఒకరిని ఒక కంటితో, మరొకరిని ఇంకొక కంటితో చూడడం, భగవంతుడైన నీకు న్యాయమా? పాండవులు నీకు ప్రియులు. కౌరవులు నీకు అప్రియులుగా కావడానికి కారణమేంటి? పంచ పాండవులు సుక్షేమంగా వున్నారు. నా నూర్గురు కుమారులలో ఏ ఒక్కరినైనా నిలబెట్టడానికి నీకు మనస్సొప్పలేదా? తల్లిదండ్రులకు పిండము వదలడానికైనా ఒకరుండకూడదా? ఇంత కఠినమైన హృదయమా నీది'' అని అడిగింది.

కృష్ణుడు ఆ నిందా వాక్యాలను విన్ననూ చిరునవ్వుతో "గాంధారీ! ఇది నా దోషము కాదు. ఇదీ నీ దోషమే. నీకు పుట్టిన పుత్రులను ఒక్క క్షణమైనా నీవు చూచియున్నావా? మానవ శిశువు పుట్టగానే చూచేది మొదట తల్లినే. నీ స్వార్థముతో నీ పతికి నేత్రములు లేవని నీవు కృత్రిమంగా నేత్రములకు కట్టుకట్టావు. నీ దృష్టికి నోచుకోనటువంటివాడు దైవదృష్టికి ఏ విధంగా నోచుకోగలడు?

పాండవులు జన్మించినది మొదలు, కుంతీదేవి వారిని తన ఒడిలో పెట్టుకుని ప్రాణసమానంగా పెంచి, తండ్రి లేని లోటు లేకుండా వ్యవహరించింది. పాండవులు అంతఃపురమందున్నా, అడవియందున్నా వారి కోసమే బ్రతి కింది. వారి యోగ క్షేమాల కొరకు నిరంతరం ప్రార్థించింది. అటువంటి తల్లి ప్రేమనే శ్రీరామ రక్షగా పాండవులను రక్షించింది.'' అన్నాడు.

## సంకీర్తన



ఏతావాతా మనము గుర్తించవలసినది ఏమి? సమస్త పురాణములు, ఇతిహాసములు, చరిత్రలు, తల్లి ఒడియే ప్రథమ గుడి, బడియని నిరూపిస్తూ వచ్చాయని తెలుసుకోవాలి. ...సశేషం

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# పంచాయితీరాజ్ శాఖ పనులను మార్చి నెలాఖరులోపు పూర్తి చేయండి

పిఆర్ మరియు గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి

విశాఖపట్నం : జిల్లాలో పెండింగ్‌లో వున్న పంచాయితీరాజ్‌కు సంబంధించిన పనులను మార్చి నెలాఖరు లోపలపూర్తి చేయాల్సిందిగా పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ జవహర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన అమలు తీరు తెన్నులపై జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, అటవీశాఖాధికారులతో సవివరంగా సమీక్షించారు.

# విశాఖలో ఫిన్‌టెక్‌పై సింగపూర్ నిపుణుల ప్రశంస

గీతం వర్సిటీతో అవగాహనా ఒప్పందం



సాగర్‌నగర్: ప్రపంచ వ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, నగదు రహిత లావాదేలకు డిమాండ్ పెరుగుతున్న నేపధ్యంలో దక్షిణాసియా దేశాలలో భారత్‌లో తొలిసారిగా విశాఖ కేంద్రంగా ఫిన్‌టెక్ ఆధారిత పరిశ్రమలు, స్టార్టప్ కంపెనీలు ఏర్పాటు కావడం పట్ల సింగపూర్ నిపుణుల బృందం ప్రశంసలు కురిపించింది. సింగపూర్ నీ ఆన్ విద్యాలయం నుంచి విశాఖలో ఫిన్‌టెక్ పరిస్థితులను అధ్యయనం చేయడానికి రెండు రోజుల కిందట నగరానికి వచ్చిన నిపుణులు రే నాట్ ధిమ్, లిండా ఎన్‌జి లేకిమ్, ఆనంద్ రవి దేశపాండే బుధవారం గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫిన్‌టెక్ వ్యాలీలో రాష్ట్ర ప్రభుత్వ ఐటి సలహాదారు జె.ఎ.చౌదరిని కలిసి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను గూర్చి తెలుసుకున్నామని, ఫిన్‌టెక్‌లో స్టార్టప్ కంపెనీలను ప్రారంభించిన యువతరం పారిశ్రామిక వేత్తలలో సమావేశం కావడం కొత్త అనుభవంగా వారు పేర్కొన్నారు. సింగపూర్ ప్రభుత్వం ఫిన్‌టెక్ స్టార్టప్ కంపెనీల ఏర్పాటుకు దాదాపు 200 కోట్ల రూపాయలు కేటాయించి ప్రోత్సహిస్తోందని ఈ నేపథ్యంలో విశాఖలో ఫిన్‌టెక్ వ్యాలీ, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని 'ఫిన్‌టెక్ అకాడమి' నిర్వహిస్తున్న కోర్సులు తమను ఆకర్షించాయని వారు వెల్లడించారు.

గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా మాట్లాడుతూ ఎంబిఎ లో ఫిన్‌టెక్‌తో ప్రత్యేక కోర్సును ఆఫర్ చేస్తున్నామన్నారు. ఇంజనీరింగ్ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులను అధిక ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఫిన్‌టెక్ అకాడమి కో-ఆర్డినేటర్ లెబన్ జాన్సన్ మాట్లాడుతూ ఫిన్‌టెక్ రంగంలో రానున్న రోజులలో యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తృతం కానున్నాయని వెల్లడించారు. దేశంలోని పలు ప్రైవేటు, ప్రభుత్వ బ్యాంకులలో ఫిన్‌టెక్ పై అధ్యయనాలు జరుపుతున్నారని వెల్లడించారు.

# కలిగొట్లలో చేపల చెరువుల్ని నిషేధించాలి

చెరువుల వద్ద రైతుల ఆందోళన



దేవరాపల్లి: రైతుల పంట భూములకు నష్టం కలిగించే చేపల చెరువులన్ని వెంటనే నిషేధించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న, మండల కార్యదర్శి సిహెచ్.రాజు, కెవిపిఎస్ జిల్లా నాయకులు కె.అప్పారావు డిమాండ్ చేశారు. మండలంలోని కలిగొట్ల గ్రామంలో బుధవారం బాధిత రైతులతో కలిసి వారి చేపల చెరువుల్ని పరిశీలించారు. అనంతరం రైతులు చెరువుల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట పొలాలు మధ్య చేపల చెరువులు ఏర్పాటు చేయడం వలన వందలాది ఎకరాల పంట భూములకు నష్టం కలుగుతుందన్నారు. దీంతో పాటు చెరువులో చికెన్ వ్యర్థాలు వేయడం వలన కలుషితమై ఆ వృధా నీటితో పంటలు నాశనమైపోతున్నాయని అన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా చేపల చెరువులో పుట్టగొడుగుల్ని వేస్తు న్నారు. జిల్లా స్థాయి అధికారులు ఎవరూ పట్టించు కోలేదన్నారు. నిబంధనల ప్రకారం సారవంతమైన భూముల్లో చేపల పెంపకం చేయరాదని, తెలిసిన ఇక్కడ ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆరోపించారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి రైతులు పంట పొలాల మధ్యలో చేపల పెంపక చెరువుల్ని నిలుపుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో రైతులు జి.సుబ్బలక్ష్మి, సీతారాం, యాళ్ల పైడితల్లిబాబు, గుల్లపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణాలపై సర్పంచ్‌లు, ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వాలి



### జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్

విజయనగరం : జిల్లాలో ఉపాధి నిధుల అనుసంధానంతో చేపడుతున్న సి.సి రోడ్ల నిర్మాణం, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం తదితర పనుల నిర్వహణపై పంచాయతీ సర్పంచ్‌లు, పంచాయతీరాజ్ ఇంజనీర్లకు, వర్కు ఇన్‌స్పెక్టర్లకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ పంచాయతీరాజ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. విజయనగరం రూరల్ మండలం ముడిదాం, అంబటివలస గ్రామాల్లో ఉపాధి నిధుల అనుసంధానంతో చేపట్టిన సి.సి.రోడ్లు, అంగన్‌వాడీల నిర్మాణం పనులను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. యీ సందర్భంగా అంగన్‌వాడీ భవనాన్ని చాలా ఎత్తుగా నిర్మించడంపై ప్రశ్నించారు. ఎత్తుగా చేసి నిర్మించడం వల్ల ప్రభుత్వ ధనం వృధా కావడమే కాకుండా పిల్లలు కూడా మెట్లపై వెళ్లడం కష్టంగా వుంటుందని పేర్కొంటూ ఇంజనీర్లకు, సర్పంచ్‌లకు నిర్మాణాలు ఏయే డిజైన్లతో ఏ రీతిలో చేపట్టాలనే అంశంపై కనీస స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. రూ.7.50 లక్షలతో నిర్మిస్తున్న యీ భవనాన్ని ఎప్పటికి పూర్తిచేసేది అడిగి తెలుసుకున్నారు. జన్మభూమి నాటికి యీ భవనాన్ని ప్రారంభానికి సిద్ధం చేస్తామని గ్రామ సర్పంచ్ తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సిసిరోడ్లను కలెక్టర్ పరిశీలించి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. యీ పర్యటనలో పంచాయతీరాజ్ ఎస్.ఇ. సుబ్రహ్మణ్యం, ఇ.ఇ., తహశీల్దార్ గోవిందరావు, ఎంపిడిఓ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ హైస్కూల్ (బాలుర)పాఠశాలను ఎమ్ఇఒ తనిఖీ



పరవాడ: మండలముకేంద్రమైన పరవాడలోగలబాయ్స్ హైస్కూల్ ను బుధవారముపరవాడమండలవిద్యాశాఖఅధికారఎమ్ సునీతఅకస్మకంగా తనిఖీ చేసారు. అనంతరము ప్రస్తుతము జరుగుచున్న సమ్మేటివ్ ఒన్ పరిక్షీలు తీరును పరిశీలించారు. మండలములోఅన్నిపాఠశాలకుపంపాల్సినాసీల్డ్ బాక్స్ లును క్షుణ్ణంగాపరిశీలించిసంతృప్తివ్యక్తముచేసారు.ఈరోజుజరుగుచున్నలెక్కలపరిక్షీనుపరిక్షీహల్ కువెళ్ళిపరిశీలించారు.పేపర్లు పంపిణీ విధానాన్నిప్రదానోపాద్యాయులు సురేఖను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యమంలోసిఆర్ పి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బూడిద లోడు లారీ బోల్తా ఇద్దరు మృతి, ఆరుగురికి గాయాలు

పెదపూడి:తుని మండలం గవరయ్య కోనేరు వద్ద భారీ రోడ్డు ప్రమాదం జరిగింది జాతీయ రహదారిపై బూడిద లోడుతో వెళ్ళుతున్న లారీ ప్రమాధవ శాత్తూ బోల్తా పడడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి ఇంత భారీ బూడిద లోడు లారీని జాతీయ రహదారిపై ఎలా అనుమతులు మంజూరు చేస్తున్నారని ప్రజలు నిరసన చేస్తున్నారు పోలీసులు ఇంకా సంఘటనా స్థలానికి చెర్లేదని ప్రజలు వాపోతున్నారు

# ఎమ్మెల్యే బోయ్‌కాట్

పెదపూడి: కాకినాడ రూరల్ పరిధిలో జరుగుతున్న సాగర సంబరాలకు భారీ ఎత్తున ప్రజలు పర్యాటకులు తరలివస్తున్నారు అంతేకాకుండా స్థానిక కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు ఇండస్ట్రీయల్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు సైతం జరుగుతున్నా అధికారులు మాత్రం తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడంలేదంటూ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మీ ఈ ఫెస్టివల్ ను బైకాట్ చేస్తున్నట్లు ప్రకటించారు తనను ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలకు ఆహ్వాన్నిశీచడం ఆరోపించారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



మృతిచెందిన వరహాలమ్మ

రావికమతం : మండలంలో గుమ్మళ్లపాడు గ్రామం వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతిచెందగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. మాడుగుల మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన కొల్లివరహాలమ్మ(45) తన అల్లుడు దేవర పెంటయ్య ఇంటికి కొగుంట గ్రామం వచ్చింది. అక్కడి నుంచి అల్లుడు పెంటయ్య ఇంటి శ్లాబ్ కోసం రావికమతంలో సామగ్రి కొనేందుకు పెంటయ్యబైక్‌పై రావికమతం వస్తుండగా మట్టవానిపాలెం నుంచి చెరకు లోడుతో గుమ్మళ్లపాడు క్రషర్ వద్దకు వస్తున్న ట్రాక్టర్ గుమ్మళ్లపాడు శెట్టివారి కళ్లాల వద్ద ట్రాక్టర్‌పై ఉన్న చెరకు గడలు బైక్‌పై వస్తున్న పెంటయ్య, వరహాలమ్మలకు తగలడంతో బైక్ అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో వెనుక కూర్చున్న వరహాలమ్మ ట్రాక్టర్ లోడు టైరు కింద పడిపోయింది. దీంతో ఆమె తల నుజ్జునుజ్జు అయింది. పెంటయ్య తీవ్ర గాయాలు కావడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వరహాలమ్మకు ముగ్గురు పిల్లలు, భర్త ఉన్నారు. సమాచారం తెలుసుకున్న రావికమతం ఏఎస్సై ఖాలీషా ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైద్య శిబిరంకు స్పందన

నర్సీపట్నం : విశాఖజిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో వేములపూడిలో వైద్య శిబిరం నిర్వహించారు.

# నూతన వంగడాలతో అధిక దిగుబడులు

రోలుగుంట : ఈ ఏడాది వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు వరి కొత్త వంగడాలను పరిచయం చేసి మంచి దిగుబడులను సాధించినట్లు అధికారులు కృషి చేశారు. ఈ ఖరీఫ్‌లో రైతులకు ఎంటియు 1184, 1194, 1210, 1229, ఆర్‌జిఎల్ 7009 వంగడాల మినీకిట్లను రైతులకు సరఫరా చేశారు. మండలంలో అర్ల, శరభవరం, పడాలపాలెం, రోలుగుంట, కొండపాలెం తదితర గ్రామాల్లో రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పాటించి నూతన వంగడాలను సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చుని వ్యవసాయాధికారి విజేత తెలిపారు.

# నర్సీపట్నం ఏఎస్పీ ఎదుట లొంగిపోయిన ముగ్గురు మిలీషియా సభ్యులు



నర్సీపట్నం : సిపిఐ మావోయిస్టు గాలికొండ ఏరియా కమిటీకి చెందిన ముగ్గురు మిలీషియా సభ్యులు బుధవారం నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్యరస్తోగి ముందు లొంగిపోయారు. ఈ సందర్భంగా ఏఎస్పీ అందించిన వివరాల మేరకు కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ పిట్టపాడు గ్రామానికి చెందిన గెమ్మెల భాస్కరరావు(35), అదే పంచాయతీ గరిమండ గ్రామానికి చెందిన కిల్లో సుందరరావు(25), కొర్ల నాగేశ్వరరావు(32)లు లొంగిపోయారు. గెమ్మెలి భాస్కరరావు 2012లో మిలీషియా మెంబరుగా, 2013 గ్రామ కమిటీ మిలీషియా మెంబరు ఉండి 2013 సంవత్సరంలో దేవరాపల్లి మత్యల మత్సరాజు ఇంటిపై కరువు దాడి సంఘటనలో పాల్గొన్నాడు. 2013లో మంగలపాలెం గడుతూరి బాబురావు ఇంటి పై కరువు దాడి సంఘటనలో పాల్గన్నారన్నారు. 2014-2017లో వంతమర్రి కునుకురు, పోతాళపాలెం, కన్నవరం వద్ద ప్రజాకోర్టు నిర్వహణ, 2014-2017లో పిట్లపాడు, అన్నవరం గరిమండల్లో పైలాన్ నిర్మించడం, 2014-2017లో నేరేలబంద, గరిమండ గ్రామాల్లో పోస్టర్లు అంటించడం, కిల్లో సుందరరావు 2012లో మిలీషియాలో చేరారన్నారు. 2014 సంవత్సరంలో గ్రామ కమిటీ మిలీషియా మెంబరుగా చేశారు. 2013లో దేవరాపల్లి మత్యల మత్యరాజు ఇంటిపై కరువు దాడి, మంగలపాలెం గడుతూరి బాబురావు ఇంటిపై కరువు దాడి, 2014-2017లో వంతమర్రి కునుకురు పోకాలపాలెం కన్నవరం వద్ద ప్రజాకోర్టు నిర్వహణ, 2014-2017లో పిట్లపాడు అన్నవరం గరిమండలంలో పైలాన్ నిర్మించడం, 2014-2017లో సరెలబండ గరిమండ, పెదవలస గ్రామంలో పోస్టర్లు అంటించిన సంఘటనలో పాల్గన్నాడు. కొర్ర నాగేశ్వరరావు 2013లో దేవరాపల్లి మత్యల మత్సరాజు ఇంటిపై కరువు దాడి, 2013లో మంగలపాలెం గిడుతూరి బాబురావు ఇంటిపై కరువు దాడి, 2014-2015లో వంతమర్రి కునుకురు కన్నవరం ప్రజాకోర్టు నిర్వహణ, 2014-2017లో పిట్టపాడు గరిమండలలో పైలాన్ నిర్మించడం, 2014-2017లో నేరేలబంద గరమండ గ్రామంలో పోస్టర్లు అంటించడం వంటి నేరాలు చేశారన్నారు.

ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు కార్యకలాపాలతో విసుగుచెంది లొంగిపోయినట్లు తెలిపారు. మావోయిస్టులకు సహకరిస్తున్న మిలీషియా సభ్యులు స్వచ్ఛంధంగా లొంగిపోవాలన్నారు. ప్రభుత్వం నుంచి రావల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

# నిలిచిన దీపం స్టౌల పంపిణీ

కొయ్యూరు : ప్రభుత్వం జారీ మొత్తంలో బకాయి పడటంతో గ్యాస్ కంపెనీలు దీపం పథకానికి స్టౌల సరఫరా నిలిపివేశాయి. దీంతో దీపం పథకం ఆగిపోయింది. దీపం పథకం కింద ఉచితంగా అంద జేస్తున్న గ్యాస్ స్టౌల మంజూరుకు అవసరమైన నిధులను ప్రభుత్వ చెల్లిస్తుంది. కంపెనీలు గ్యాస్‌ను సరఫరా చేస్తున్న సంస్థలకు స్టౌలను అంద జేస్తాయి. చింతపల్లి డివిజన్‌లో కొయ్యూరు, గూడెంకొత్తవీధి, చింతపల్లి మండలాలకు రూ.కోటి ఇరవై విలువ చేసే స్టౌలు పంపిణీ చేయవలసి ఉండగా రూ.50లక్షలు విలువ చేసే స్టౌల్‌ను మాత్రమే అంద జేశారు.

EDUCATION
డిగ్రీ రెగ్యులర్ లేదా డిస్టెన్స్‌లో చదివి డిస్కంటిన్యూ అయిన వారికి ఒకే సంవత్సరంలో డిగ్రీ పూర్తి.
AU డిస్టెన్స్ (పాస్ గ్యారంటీ కోచింగ్/గైడెన్స్)
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc, Diploma/B.Tech/10th/Inter
98487 21118
98487 31118

2018 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749, 2781865

---

మహారాజశ్రీ అనకాపల్లి ప్రి॥ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

**EP 95/2009 OS 143/2005**

**Between : కాలేపు వరహ నరసింహమూర్తి ...DHR**
**And : G.M.M.S లీలాదేవి ...JDR**

**JDR :**
**G.M.M.S లీలాదేవి W/o. మోపాడ ముసలినాయుడు**
**వయస్సు 48 సం॥, హిందూ, Staff Nurse,**
**K.G.H, D.No.50-92-101, శాంతిపురం,**
**విశాఖపట్నం.**

**ఆర్డరు 21 Rule 52 నోటీసు**

పై నెంబరు అమలులో DHR అమలు బాకీ నిమిత్తం అమలు దాఖలు చేసియున్నారు. సదరు అమలులో JDRకు ఆర్డరు 21 Rule 52 నోటీసు జారీ చేసే నిమిత్తం **తే 28-12-2017దీని ఉదయం 10.30 గంటలకు** సదరు JDR కోర్టుకు హాజరు అయ్యి తమకు ఏమైన ఆక్షేపణలున్నచో తెలుపు కొనవలెను. లేనియెడల వారి పరోక్ష మందు తీర్మానించడ మగును.

అనకాపల్లి }
తే 20-12-17}

**శ్రీ V.S.S.R.B. శ్రీనివాస్**
**DHR తరపున అడ్వకేటు**

---

**IN THE HONOURABLE COURT OF THE II ADDL.DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**

**Crl. M.P.No: /2017 In Crl.Appeal.No:55/2017.**

**Between:**
**Smt.Mohammed Parveen Bobby ...Appellant.**
**And**
**1.The State of P.P.**
**2.Smt.Taj Begam. ...Respondents**
**To,**
**R1. Smt Taj Begum, W/o.Abdul Nabhi, Muslim, Age:33Yrs, R/At D.No.45-1-20/1, Thatichatlapalem, VISAKHAPATNAM.**

**NOTICE**

Please take notice that the above named Appellant filed the above **Crl.Appeal.No: 55/2017** against you for Appeal and that the Honorable Court was pleased to order to issue notice to you and the same is stands posted to **09-01-2018** for your appearance. Hence, you should appear either in person or through a pleader on the above said date at **10:30 A.M** before the above said Honorable court to answer all the material questions, failing which the matter will be heard and determined in your absence as per law.

(By order of the Court)

visakhapatnam
Dt:20-12-2017

**R.SAMUEL JOHN DHARMARAJU, Advocate, # 9-9-42/1, Beside Hebron Church, Mangapuram Colony, Sivajipalem, Visakhapatnam-17. Ph:9912316478/7981791878.**

---

**BEFORE THE HONOURABLE EPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**

**Dispute.No.242 /2017**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta)Pvt.Ltd,**
**Waltair Branch,Visakhapatnam ...Disputant**
**AND**
**Sri.Yerra Manikumar &Others ...Opponents**
**OP4 :Rayaprolu Srinivas, S/o.Venkata Prabhakar Rao, Hindu, Aged 53 years, R/o.Flat.No.154, Sector-III, M.V.P.Colony, Visakhapatnam.**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs,and the Honourable Court order notice to you through this public tion.Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **11-01-2018 at 10.30** A.M in default of your appereance on that day the Dispute will be heard and determined in yourabsence.

**Adjournment Date :11-01-2018**

**Sri.A.VENKATESWARA RAO, &Sri.P.RATNA KUMARI, ADVOCATES, VISAKHAPATNAM.**

---

**BEFORE THE HONOURABLE EPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**

**Dispute.No.245 /2017**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta)Pvt.Ltd,**
**Gajuwaka Branch,Visakhapatnam ...Disputant**
**AND**
**Sri.D.Upendra Rao &Others ...Opponents**
**OP1 : Dumpala Upendra Rao, S/o.Malleswara Rao, Hindu, Aged 28 years, R/o.D.No.1-144, Pedda Veedhi, Seethapuram (Village), Tekkali (Mandal), Srikakulam (District).**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs,and the Honourable Court order notice to you through this publication.Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **11-01-2018 at 10.30 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 11-01-2018**

**Sri.A.VENKATESWARA RAO, & Sri.P.RATNA KUMARI, ADVOCATES, VISAKHAPATNAM.**

# అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయుకులు దర్నా



భీమునిపట్నం : విశాఖ జిల్లా పెందుర్తి మండలం జెర్రిపోతుల పాలెంలో దళిత మహిళ పై దాడిచేసిన టి.డి.పి. గుండాలను అరెస్ట్ చెయాలని దళిత సంఘాల నాయుకులు భీమునిపట్నం మండలం తాళ్లవలస గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద దర్నా నిర్వహించారు. ఇందులో ఉత్తరాంధ్ర దళిత సంఘ నాయుకుడు బాగం.గోపాలరావు, రాష్ట్ర కాంగ్రెస్ కో ఆర్డినేటర్ రాజం.మహేష్ , వై.సి.పి.నాయుకులు బోని.సన్నిబాబు, కె.వి.పి.ఎస్ ఉపాధ్యక్షురాలు బాగం. లక్ష్మి, దళిత నాయుకులు డి.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు ఆల్ రౌండ్ ఛాంపియన్‌షిప్

భీమునిపట్నం : నగరం లోని నరవ బెహర కళాశాలలో మూడు రోజులు పాటు అంతర్ పాలిటెక్నిక్ కళాశాలల ఆటల పోటిలు నిర్వహించారు. అంతర్ పాలిటెక్నిక్ కళాశాల ఆటల పోటిల్లో భీమిలి మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు ఆల్ రౌండ్ చాంపియన్ షిప్ సాధించారు. వారిని కళాశాల యాజమాన్యం అభినందించారు.

ఈ పోటిల్లో భీమిలి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థిని లు అత్యంత ప్రతిభ కనబర్చి ఖోఖో, వాలీబాల్, షటిల్, టెన్నికోయట్ సింగిల్, డబుల్స్‌లో ప్రధమ స్థానం పొందారు. లాంగ్ జంపు, ట్రిపుల్ జంపు, 100 మీటర్లు, 200 మీటర్ల, 400 మీటర్ల, డిస్కస్ త్రో, షార్ట్ పుట్‌లో ప్రదమ, ద్వితీయ స్థానాలు పొందారు.

దీనితో భీమిలి పాలిటెక్నిక్ కళాశా లకు ఆల్ రౌండ్ చాంపియన్ షిప్‌తో పాటు గేమ్స్, స్పోర్ట్సలలో కూడా అల్ రౌండ్ చాంపియన్ షిప్ సాదించారు. ఈ కళాశాలలో సి ఎం. ఈ గ్రూప్ లో థర్డ్ ఇయర్ చదువుచున్న విద్యార్థిని వి.రోహిణికి వ్యక్తిగత చాంపియన్ షిప్ కైవసం చేసుకుంది. క్రీడల్లో శిక్షణ ఇచ్చిన పి.డి.పి. అప్పల నాయుడు, విద్యార్థిలను, కళాశాల ప్రిన్సిపాల్ పి.వి. శ్రీనివాసరావు, ఉపాద్యాయులు అభినదించారు.

# వర్గీకరణ పట్ల సానుకూలంగా వ్యవహరించాలి



రావులపాలెం : వర్గీకరణ చేయాలంటూ శాంతియుతంగా ఉద్యమాలు చేస్తుంటే ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని నియోజకవర్గ ఎమ్.ఆర్.పి.ఎస్ నాయకులు కాపా నాగరాజు అన్నారు. బుధవారం రావులపాలెంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24 సం॥ల నుండి ప్రజాస్వామ్య విలువలకు భంగం కలగకుండా గాంధేయ మార్గంలో మాదిగ రిజర్వేషన్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ పట్ల చిత్తశుద్ధి చూపకుండా ఎస్.సి ల్లో మెజార్టీ కులాల హక్కులను కాలరాయాలని చూస్తూ మాదిగ ఉప కులాలకు వర్గీకరణ ఫలాలు అందనివ్వకుండా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్.సి వర్గీకరణ పట్ల సానుకూలంగా వ్యవహరించి పార్లమెంట్‌లో చట్ట సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఇదే క్రమంలో ఎమ్.ఆర్.పి.యస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ శాంతియుత పోరాటం చేస్తూ నిరసన తెలియజేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం తమ నాయకుడిని అన్యాయంగా అరెస్తు చేసిందని తమ నాయకుడిని తక్షణం విడుదల చేయాలని నిరసన తెలియజేస్తూ స్థానిక తహశీల్దార్ సి.హెచ్.ఉదయభాస్కర్‌కు వినతిపత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకిలేటి ఆశీర్వాదం మాదిగ, యార్లగడ్డ సత్తిబాబు మాదిగ, కాపా నాగరాజు, గందం యాకోబు, ముప్పిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నాతవరం : బుధవారం స్థానిక వెలుగు కార్యాలయం వద్ద ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు మాట్లాడుతూ ప్రభుత్వం 15 రోజుల ముందు ప్రారంభించి ఉంటే ఇంకొంత మందికి రైతులు లబ్ధిపొందే వారన్నారు. గత సంవత్సరంలో పోల్చుకుంటే ఈ సంవత్సరం క్వింటాకు అదనంగా రూ.100 పెరిగిందన్నారు. గత సంవత్సరం ఈ కేంద్రాల ద్వారా 40,000 టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ధాన్యపు మద్దతు ధర క్వింటాకు గ్రేడు ఎ రూ.1590, కామన్ రూ.1550లు గిట్టుబాటు ధర ఇస్తున్నామన్నారు. మండలంలో మన్యపురట్ల, పికెగూడెం పిఎసిఎస్, నాతవరం పిఎసిఎస్ ద్వారా మూడు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, ఏపిఎం మూర్తి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కాశపు అప్పారావు, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, ఎంపిటిపి అపిరెడ్డి మాణిక్యం, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

# ఏయూను సందర్శించిన యుఎన్‌ఎఫ్‌పిఏ ప్రతినిధి



వెంకటేష్ శ్రీనివాసన్‌ను సత్కరిస్తున్న వీసీ జి.నాగేశ్వర రావు

విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలలయాన్ని యునైటెడ్ నేషన్స్ ఫండ్ ఫర్ పాపులేషన్ ఏక్టివిటీ అసిస్టెంట్ రిప్రజెంటేటివ్ డాక్టర్ వెంకటేష్ శ్రీనివాసన్ సందర్శించారు. బుధవారం సాయంత్రం ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావును మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు వర్సిటీ జ్ఞాపికతో వెంకటేష్ శ్రీనివాసన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు, స్టాటస్టిక్ విభాగాధిపతి ఆచార్య ఎల్.వి రావు, ఆచార్య కె.శ్రీనివాసరావు, ఐఏఎస్‌పి ఉపాద్యక్షులు కె.వి.ఆర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## వాక్యూమ్ ట్రక్ ఆపరేటర్స్‌కు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, కిట్స్ పంపిణీ

### - కమిషనర్ హరినారాయణన్

- 11 మందికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, కిట్స్ అందజేత
- మిగిలినవారు కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



విశాఖపట్నం : వాక్యూమ్ ట్రక్ ఆపరేటర్స్‌కు రిజిస్ట్రేషన్ తప్పనిసరని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఆయన ట్రక్ ఆపరేటర్స్‌కు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, కిట్స్ పంపిణీ చేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సెప్టేజ్ విధానం అమలుకు ట్రక్ యజమానులు డిసెంబరు 31 లోగా రిజిస్టర్ చేయించుకోవాలని పేర్కొన్నారు. రిజిస్టర్ చేసుకున్నవారికి తగు శిక్షణ, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, కిట్స్ అందజేస్తారని వెల్లడించారు. ఒక పద్దతి ప్రకారం ఫీకల్ (మలం) సేకరించి ఎస్‌టిపిలలో నిర్దేశించిన ప్రాంతంలో ఖాళీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శిక్షణ పొందిన 11 మందికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, కిట్స్‌ను అందజేసారు. మిగిలిన 40 మంది కూడా రిజిస్టర్ చేసుకోవాలని పేర్కొన్నారు.

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధం



రావులపాలెం : కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె తప్పదని ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ కార్యదర్శి చిరంజీవి హెచ్చరించారు. బుధవారం రావులపాలెం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా రీజియన్ వ్యాప్తంగా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొటుంన్నారని రావుల పాలెం డిపోలో సూపర్‌వైజర్స్ యూనియన్ పక్షపాత వైఖరికి పాల్పడుతూ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులను కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు.

ఇకమీదట ఇటువంటి విధానాలు మానుకోవాలని రీజనల్ మేనేజర్‌కు సమ్మె నోటీసును ఇచ్చామని యాజమాన్యం నోటీసులో ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించకపోతే జనవరి 3వ తేదీ దాటిన తర్వాత ఏ రోజు నుండి అయినా సమ్మె చేయడానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షలు ఎల్.ఎస్.రావు, కార్యదర్శి యు.శ్రీను, వర్కింగ్ అధ్యక్షులు జి.పి. రావు, కె.కె.రావు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మెకు సిపియం సంపూర్ణ మద్దతు

విశాఖపట్నం : గత రెండు రోజులుగా 279జీవో ను రద్దు చేయాలని మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు సిపిఎం విశాఖ జిల్లా కమిటీ సంపూర్ణ మద్ధతు తెలియజేస్తుంది.

ఇంటింటి తడిచెత్త-పొడిచెత్త సేకరణ నిమిత్తం నెలకు రూ.500/-లు చొప్పున యూజర్ ఛార్జీల పేరుతోనూ, రోడ్లుపై చెత్తవేస్తే రూ.500/- లు జరిమానా పేరుతో మున్సిపల్ పట్టణాల్లో వుండే ప్రజల మీద పెద్దఎత్తున భారాలు మోపడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుంది. కార్పొరేట్ సంస్థలకు లాభాలు సమకూర్చే ప్రభుత్వ విధానాలను అన్ని వర్గాల ప్రజలు తిరస్కరించాలని సిపియం కోరుతుంది. ఇప్పటికే రెండు రోజులుగా పారిశుద్య కార్మికులు సమ్మెలో వుండడంతో నగరమంతా చెత్తచెదారంతో చెల్లా చెదురుగా వుంది. చెత్త పేరుకపోతే అపారిశుద్యంతో మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు వున్నాయి.

ప్రజల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాలను త్యాగం చేస్తున్న పారిశుద్య కార్మికులకు కనీస వేతనాలు, సెలవులు, సేఫ్టీ మాస్కులు, గ్లౌజులు, సబ్బులు గత మూడేళ్ళుగా ఇవ్వడంలేదు. కాని మేయర్లకు రూ.30 వేలు, కార్పొరేటర్లకు రూ.8 వేలు చొప్పున గౌరవేతనం చెల్లిస్తారంటా. నిత్యం దళిత ఉద్దరణే నాద్యేయం అని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికుల్లో ఎక్కువశాతం దళితులే పనిచేస్తున్నారు. మరి వీరి సమస్యలను ఎందుకు పట్టించుకోవడంలేదు. గత సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇస్తామన్న ఏ ఒక్కహామీ అమలు చేయకుండా తాత్సారం చేయడంతో మరలా ఇప్పుడు కార్మికులు సమ్మెలో దిగారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికులకు, పట్టణ ప్రజలకు భారంగా వున్న జి.వో.279 ను రద్దుచేసి కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని సిపియం డిమాండ్ చేస్తోంది.

# డిసెంబరు 31లోగా జీవీఎంసీ పన్నులు వడ్డీ లేకుండా చెల్లించండి

### - కమిషనర్ హరినారాయణన్

- రెండో అర్ధ సంవత్సరం అక్టోబరు 1 నుండి డిసెంబరు 31 వరకు వడ్డీ లేకుండా చెల్లించడి.
- ఆస్తి పన్ను, నీటి ఛార్జీలు, ఖాళీ స్థలాల పన్ను, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సులు.
- నగరంలోని అన్ని మీ సేవా కేంద్రాలు, సౌకర్యం సెంటర్, బ్యాంక్ బ్రాంచీలలో చెల్లించవచ్చు.
- పన్నులు చెల్లించండి - అభివృద్ధికి దోహదపడండి.



విశాఖపట్నం : జీవీఎంసీకి చెల్లించాల్సిన ఆస్తిపన్ను, నీటి ఛార్జీలు, ఖాళీ స్థలాల పన్ను, డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్సులను డిసెంబరు 31వ తేదీ లోగా వడ్డీ లేకుండా చెల్లించాలని కమిషనర్ పేర్కొన్నారు. రెండో అర్ధ సంవత్సరం అక్టోబరు 1 నుండి డిసెంబరు 31లోగా వడ్డీ లేకుండా చెల్లించవచ్చని తెలిపారు. నగరంలోని అన్ని మీ సేవా కేంద్రాలు, సౌకర్యం సెంటర్లు, బ్యాంక్ బ్రాంచీలు, పే టీమ్, స్మార్ట్ వైజాగ్ యాప్, జీవీఎంసీ వెబ్‌సైట్ www.gvmc.gov.inచెల్లించి రశీదు పొందాలని తెలిపారు. పే టిఎం ద్వారా 80086 15500, 8008612200లకు ఫోన్ చేస్తే సులభంగా మీ వద్దకు వచ్చి పన్ను స్వీకరించి రశీదు అందజేస్తారన్నారు. విశాఖ నగర ప్రజలందరూ పన్ను చెల్లించి అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

# బోయ రిజర్వేషన్‌పై రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ తప్పుడు నివేదిక

- అసెంబ్లీ తీర్మానాన్ని వెంటనే రద్దు చేయాలి
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీని తొలగించాలి
- ఎస్సీ, ఎస్టీ కమిషన్ తప్పుడు నివేదిక కాఫీని 22న రాష్ట్రవ్యాప్త దగ్ధానికి పిలుపు

విశాఖపట్నం : బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం డిశంబర్ 2న తీర్మానించింది. బిజెపి పార్టీ బలపర్చింది. వైసిపి అధినేత జగన్ బోయలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పిస్తామని కడప జిల్లా, ప్రొద్దుటూరులో ప్రకటించింది. తమ రాజకీయ ప్రయోజనం కోసం ఆదివాసీ హక్కులను తుంగాల్లో తొక్కుతున్నారు. అసెంబ్లీ తీర్మానంకు ముందు బోయ వాల్మీకి రిజర్వేషన్‌పై ఆంధ్రప్రదేశ్ గిరిజన సంస్కృతి పరిశోధన మరియు శిక్షణ సంస్థ 2010లో అధ్యయనం అనంతరం ఎస్టీ జాబితాలో చేర్చే అర్హత బోయలకు లేదు అని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.

అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం రాయలసీమ ప్రాంతంలో రాజకీయ అవసరాల కోసం బోయ వాల్మీకిలను ఎస్టీలో చేర్చుటకు 2016లో డా॥ సత్యపాల్ కమిటీని నియమించింది. బోయ వాల్మీకిలకు రక్షణ లేదు కాబట్టి ఎస్టీ జాబితాల్లో చేర్చాలని డా॥సత్యపాల్ కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందించింది. ఎస్టీ జాబితాల్లో చేర్చాలంటే కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం ప్రత్యేక భాష, సంస్కృతి కలిగి వుండాలి. అడవిలో జీవిస్తు వుండాలి. ఆహార సేకరణ ద్వారా జీవనం పొందాలి. పోడు వ్యవసాయం సాగిస్తూ వుంటనే ఎస్టీలుగా అర్హత వుంటుంది. డా॥సత్యపాల్ కమీషన్ ఇచ్చిన నివేదిక చెల్లదు. దొడ్డిదారీన రిజర్వేషన్ కల్పనకు ఎస్టీ, ఎస్సీ కమీషన్ కారెం శివాజీ ద్వారా చంద్ర బాబు ప్రభుత్వం కుట్రపన్నింది. రాష్ట్రంలో వున్న 34 గిరిజన తెగల వంశవృక్షం, కారసత్యంలేని బోయలను ఎస్టీ జాబితాల్లో చేర్చాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు కాదని, ఆదిమ లక్షణం కలిగివున్నారని అందుకు బోయలను ఎస్టీ జాబితాల్లో చేర్చాలనీ ఎస్సీ, ఎస్టీ కమీషన్ కారెం శివాజీ తప్పుడు నివేదిక ప్రభుత్వానికి ఇచ్చారు. వాస్తవాలకు దూరంగా తప్పుడు నివేదిక ద్వారా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రద్దు చేయాలని, ఆదివాసీలకు అన్యాయం చేసే రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ కారెం శివాజీని తొలగించాలని గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది.

ఎస్సీ,ఎస్టీ కమీషన్ తప్పుడు నివేదిక కాపీని రద్దు చేయాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో డిశంబర్ 22న రాష్ట్రవ్యాప్తంగా "తప్పుడు నివేదిక కాపీ దగ్ధం కార్యక్రమం" జరుగుతుంది.

ఈ కార్యక్రమాన్ని గిరిజనులు, ఉద్యోగులు, విద్యార్థులు, మేధావులందరూ మద్దతిచ్చి జయప్రదం చేయాలని గిరిజన సంఘం కోరుతుంది

# విశాఖ వ్యాలీ పాఠశాల ఆస్తులను సంరక్షించండి

### - పేరెంట్స్ అసోసియేషన్




విశాఖపట్నం : నిర్వీర్యమైపోతున్న అక్కయ్యపాలెం, 80 అడగుల రోడ్డుదరి విశాఖ వ్యాలీ పాఠశాల ఆస్థులను సంరక్షించాలని ఆ పాఠశాల పేరెంట్స్ అసోసియోషన్ అధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది జయకృష్ణ పట్నాయక్ కోరారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పాఠశాలను ఉన్నత విలువలతో తీర్చిదిద్ది, భవిష్యత్తులో అత్యున్నత సేవలందించే కార్పొరేట్ పాఠశాలను తలదన్నె విధంగా వేలాది విద్యార్థులను తయారు చేయాలని 1967లో అప్పటి కలెక్టర్ ఆబిద్ హుస్సేన్ నెలకొల్పారన్నారు. అయితే ఎంతో గొప్ప ఆశయాలతో నిర్మించిన ఈ సంస్థను కొంతమంది స్వార్థపరులు నాశనం చేయడానికి పన్నాగాలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇప్పటికే పాఠశాలలో ఉత్తమ విద్యను అందించే భోదన సిబ్బంది అక్కడి పరిస్థితిలు బాగోలేక మానివేశారన్నారు. అలాగే 60 మంది అధ్యాపకులుకు గాను అందులో 50 మంది మహిళలు ఉన్నారన్నారు. వీరితో పాటు విద్యార్థులు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అని అన్నారు. 1967లో విశాఖ వేలీ స్కూలుక కేటాయించిన 33.4 ఎకరాల స్థలం అటవీశాఖ వారు వారి ఆధీనంలో ఉన్న స్థలమని గజిట్ నోటిఫికేషన్, పత్రికల ద్వారా ప్రకటన ఇచ్చారన్నారు. దానికి పాఠశాల సంబంధిత పత్రాలు ద్వారా వారి హక్కులను నిలబెట్టుకున్నారన్నారు. కాగా ఇందులో భాగంగా కూచిపూడి కళాక్షేత్రం కూడా తమకు ఉందని వాధించగా అప్పటి జెసీ ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ సమగ్ర విచారణ జరిపి అటవీశాఖకుగాని, కూచిపూడి కళాక్షేత్రంకు ఎటువంటి హక్కులు లేవని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ సంస్థ ఆస్థులు వేరొక వ్యక్తుల చేతుల్లో మారిపోతున్నాయేమో అన్న దారుణంగా పరిస్థితులు మార్పులు వచ్చాయన్నారు. తక్షణమే కలెక్టర్,జెసీ లు స్పందించి ఈ ఆస్థులను కాపాడాలని కోరారు. ఈ సమావేశంలో కోశాధికారి అరుణ్ కుమార్, కార్యదర్శి శిరిషా, ఉపాధ్యక్షుడు జయచంద్రవర్మ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## అనుష్క గురించి ప్రభాస్...

విభిన్నమైన చిత్రాలతో.. కొత్తగా ప్రయత్నించడంలో కథానాయిక అనుష్క ఎప్పుడూ ముందు ఉంటారని కథానాయకుడు ప్రభాస్ అన్నారు. అనుష్క టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం భాగమతి. అశోక్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం టీజర్‌ను మంగళవారం విడుదల చేశారు. దీన్ని ప్రభాస్ ఫేస్‌బుక్ వేదికగా అభిమానులతో పంచుకున్నారు. అనుష్క కథల ఎంపికను మెచ్చుకున్నారు.

తన ప్రతి సినిమాలో కొత్తగా ప్రయత్నించడంలో ఆమె తొలి వరుసలో ఉంటారు. స్వీటీ, యూవీ క్రియేషన్స్ మొత్తం టీంకు అభినందనలు. భాగమతి టీజర్ ఇదిగో అని ప్రభాస్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. భాగమతి సినిమా టీజర్ చాలా ఆసక్తికరంగా ఉంది. పాడుబడ్డ ఓ కోటలోకి ప్రవేశించిన అనుష్క తన చేతిని, తనే రక్తమోడేలా కొట్టుకోవడం హైలైట్‌గా నిలిచింది. ఉన్ని ముకుందన్, జయరాం, మురళీశర్మ ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించారు. తమన్ స్వరాలు అందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్‌లు చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జనవరి 26న ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. వెండితెరపై ప్రభాస్, అనుష్క జంటకు విశేషమైన క్రేజ్ ఉంది. వీరిద్దరు మంచి స్నేహితులు కూడా. డార్లింగ్, స్వీటీ కలిసి బిల్లా, మిర్చి, బాహుబలి: ది బిగినింగ్, బాహుబలి: ది కన్‌క్లూజన్ చిత్రాల్లో నటించారు. ఈ నాలుగు చిత్రాలు హిట్ అందుకున్నాయి.





ప్రభాస్ ప్రస్తుతం సాహో సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటి శ్రద్ధాకపూర్ కథానాయిక పాత్ర పోషిస్తున్నారు.

## అభిమానులకు అజ్ఞాతవాసి మరో సర్‌ప్రైజ్




అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్‌లో మంచి నటుడే కాకుండా ఓ చక్కటి గాయకుడు ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆయన జాని, అత్తారింటికి దారేది, కాటమరాయుడు చిత్రాల కోసం గొంతు సవరించారు. కాటమరాయుడా కదిరి నరసింహుడా.. అంటూ అత్తారింటికి దారేది సినిమాలో ఆయన పాడిన పాటకు విశేష స్పందన వచ్చింది.

అజ్ఞాతవాసి కోసం కూడా ఆయన ఓ పాట పాడినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. వాటిని చిత్ర బృందం ధ్రువీకరించింది. ఇందులో పవన్ ఓ పాటను పాడారని పేర్కొంది. దీన్ని డిసెంబరు 31న విడుదల చేయబోతున్నట్లు చెప్పింది. అంటే.. నూతన సంవత్సరం సందర్భంగా పవన్ అభిమానులకు ఇది ఓ సర్‌ప్రైజ్ అన్నమాట. పవన్ 25వ సినిమాగా అజ్ఞాతవాసి రూపుదిద్దుకుంటోంది.

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కీర్తి సురేశ్, అను ఇమ్మాన్యుయేల్ కథానాయికలుగా నటిస్తున్నారు.

అనిరుధ్ బాణీలు అందించారు. మంగళవారం ఈ సినిమా ఆడియో విడుదల వేడుకను నిర్వహించారు. జనవరి 10న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## ప్రభాస్ గురించి శ్రద్ధా కపూర్..



ఆషికి-2 సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించిన శ్రద్ధా కపూర్ కేవలం నటిగా మాత్రమే గాక సింగర్ గాను, గీత రచయిత గాను గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ 'సాహో' సినిమాలో శ్రద్ధా కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రభాస్ పక్కన సరైన జోడీ కోసం చాలామందిని సంప్రదించిన సాహో యూనిట్.. చివరకు శ్రద్ధాను ఓకె చేసిన సంగతి తెలిసిందే. తాజాగా తన ట్విట్టర్ ద్వారా అభిమానులతో చిట్ చాట్ చేసిన శ్రద్ధా కపూర్.. అభిమానుల ప్రశ్నలకు ఆసక్తికర సమాధానాలు చెప్పారు. ఆయన నిజంగానే 'డార్లింగ్.. నేను కలిసిన మంచి వ్యక్తుల్లో ప్రభాస్ ఒకరు అని చెప్పారు శ్రద్ధా కపూర్. ట్విట్టర్‌లో అభిమానులు అడిగిన చాలా ప్రశ్నలకు ఆమె ఓపిగ్గా సమాధానం చెప్పారు. 'ఆయన సింప్లిసిటీ అంటే ఇష్టం. స్ఫూర్తినిచ్చే వ్యక్తి అని' రజనీకాంత్ గురించి చెప్పారు. ఇక అభిమానుల గురించి చెప్పాలని మరికొంతమంది నెటిజెన్స్ అడగ్గా.. 'వారు లేనిదే నేను లేను.. నా అభిమానులు ది బెస్ట్' అన్నారు. మహేష్ బాబు గురించి: ఓ అభిమాని మహేష్ బాబు గురించి శ్రద్ధా కపూర్ అభిప్రాయం అడగ్గా.. 'ఫెంటాస్టిక్.. మైండ్ బ్లోయింగ్' అనేశారు.

ఈ మాట దూకుడులో మహేష్ బాబు డైలాగ్‌ను గుర్తుచేస్తోంది. మరో నెటిజెన్ ఇష్టమైన బ్రేక్ ఫాస్ట్ ఏంటి అని అడగ్గా.. ఉప్మా, పోహా, పరాటా.. ఇంకా చాలా ఉన్నాయన్నారు. తన ఫేవరేట్ మీల్ బ్రేక్ ఫాస్టే అన్నారు. షారుక్‌తో సినిమా ఎప్పుడు?: ఎప్పుడు అవకాశం వస్తే.. అప్పుడు ఆయనతో చేయడానికి రెడీ. షారుక్ నాకు ఇష్టమైన హీరో అన్నారు శ్రద్ధా. ఇక సేద తీరేందుకు ఎక్కువ ఏ ప్లేస్ ఇష్టపడుతారని అడగ్గా.. తన గదే తనకు మోస్ట్ ఫేవరెట్ అన్నారు.

## నటికి బెదిరింపులు..?



కమర్షియల్ చిత్రాల్లో నటిస్తూ ఆకట్టుకొంటున్న సినీ తార పార్వతికి చేదు అనుభవం ఎదురైంది. సూపర్‌స్టార్ మమ్ముట్టి నటించిన కసాబా చిత్రంపై వ్యతిరేక వ్యాఖ్యలు చేసినందుకుగాను ఆమెను సోషల్ మీడియాలో ఫ్యాన్స్ అభ్యంతరకరమైన వ్యాఖ్యలతో వేధించారు. దీంతో ఈ వ్యవహారం మమ్ముట్టి మెడకు చుట్టుకొన్నది. మమ్ముట్టి స్వయంగా పార్వతిపై ఫ్యాన్స్ ఉసిగొల్పాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వివాదంపై మమ్ముట్టి మౌనం వహించడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంతకీ ఈ వ్యవహారంలో ఏమి జరిగింది?

పార్వతి, మమ్ముట్టి మధ్య వివాదం చోటుచేసుకోవడానికి ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ కేరళ వేదికగా మారింది. ఈ చిత్రోత్సవంలో పార్వతి మాట్లాడుతూ.. కసాబా టైటిల్‌ను చెప్పకుండా మలయాళం సూపర్‌స్టార్ మమ్ముట్టి సినిమాపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారు. అయితే వేదికపై ఉన్న మరో నటి గీతూ మోహన్‌దాస్ ఆ సినిమా పేరు చెప్పమని బలవంతంగా చేయగా కసాబా పేరును పార్వతి చెప్పింది. పార్వతిపై మండిపాటు పార్వతి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మమ్ముట్టి ఫ్యాన్స్, కొందరు సినిమా పరిశ్రమ పెద్దలు మండిపడ్డారు. అభ్యంతరకరమైన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. తొటి నటుడి సినిమాపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం సరికాదు. పరిశ్రమలో పెద్దలను గౌరవించడం ఎలా అనేది తెలుసుకోవాలి అని పార్వతిపై ఆగ్రహం చేశారు. రేప్ చేస్తాం.. లైంగికదాడితో చంపేస్తాం.. అంతేకాకుండా రేప్ చేస్తాం. సారీ చెప్పకపోతే చంపేస్తాం. దారుణంగా లైంగిక దాడి చేస్తాం. నడువడానికి చాలా కష్టపడాలి. మేం లైంగిక దాడి చేస్తే రుతుక్రమం కూడా దెబ్బతింటుంది అని నటి పార్వతిపై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా మమ్ముట్టికి భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆమెకు హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల కాలంలో మలయాళ చిత్ర పరిశ్రమలో హీరోయిన్లపై సూపర్‌స్టార్ల ఫ్యాన్స్‌లా ఆగడాలు ఎక్కువయ్యాయనే వాదన వినిపిస్తున్నది. వివాదంపై పార్వతి తాజా వివాదంపై పార్వతీ స్పందించింది. కసాబాలో పనిచేసిన నటీనటులను గానీ, మమ్ముట్టిని కించపరచడం నా ఉద్దేశం కాదు. యాదృచ్ఛికంగా ఇది జరిగింది. దానిపై ఇంత రాద్ధాంతం చేయడం సమంజసమా? నన్ను ఆంటీ అని, కోతి అని పిలుస్తున్నారు అని పార్వతి ఆవేదన వ్యక్తం చేసింది. ఇది దిలీప్ లాంటి కథే గతంలో సూపర్‌స్టార్ దిలీప్‌పై వ్యాఖ్యలు చేసిన మరో నటిపై లైంగికదాడికి ప్రయత్నించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో దిలీప్ జైలుకెళ్లి ఇటీవలే బెయిల్‌పై విడుదలయ్యారు. తాజాగా పార్వతి ఘటన కూడా అదే మాదిరిగా ఉందనే వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. పార్వతికి కళాకారులు అండ పార్వతీ తీవ్రమైన హెచ్చరికలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో కవులు, కళాకారులు ఆమెకు మద్దతుగా నిలిచారు. అయితే మమ్ముట్టి మాత్రం ఈ వివాదంపై నోరు విప్పడం లేదు. అయితే పార్వతిపై అనుచిత వ్యాఖ్యలు ఊపందుకోవడం ఈ వివాదంలో సరికొత్త ట్విస్ట్‌గా కనిపిస్తున్నది.

## అప్పుడు చిరంజీవితో మా అమ్మ.. ఇప్పుడు పవన్ కల్యాణ్‌తో నేను..



నేను శైలజ చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన కీర్తి సురేష్ ఇటీవల కాలంలో భారీ, ప్రతిష్టాత్మక చిత్రాల్లో నటిస్తున్నది. ఈ ఏడాది వచ్చిన నేను లోకల్ చిత్రంలో నాని సరసన నటించి ఓ సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకొన్నది. తాజాగా పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన అజ్ఞాతవాసి చిత్రంలో నటించింది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఫంక్షన్ కార్యక్రమంలో మాట్లాడుతూ అజ్ఞాతవాసి విషయాలను, తన వ్యక్తిగత అనుభవాలను చెప్పింది. ఆమె ఏమన్నారంటే.. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన చినబాబుకు ముందు థ్యాంక్స్ చెప్పుకోవాలి. నేను పనిచేసిన దర్శకుల్లో మీరు చాలా మనసున్న వ్యక్తి. మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ చూస్తే పెన్సిల్ ఉంటాడు. కానీ ఆయన వాయిస్ మ్యాజిక్. అను ఇమ్మాన్యుయేల్‌తో కెమిస్ట్రీ బాగా ఉంటుంది. స్క్రీన్ మీదే చూస్తే తెలుస్తుంది. స్టార్ కావడం చాలా కష్టం.. పవర్ స్టార్ కావడం మరీ మరీ కష్టం. అతడితో నటించడం చాలా సంతోషంగా ఉంది. నా తల్లి చిరంజీవి సరసన పున్నమినాగులో నటించింది. ఇప్పుడు నేను పవన్ కల్యాణ్‌తో నటించడం ఆనందంగా ఉంది. ఇలాంటి అవకాశం రావడం నిజంగా నాకు అదృష్టమే. ఇంతకీ కీర్తి సురేష్ ఎవరంటే.. మలయాళంలో ప్రముఖ నిర్మాత, దర్శకుడు సురేష్ కుమార్, తమిళ నటి మేనక కూతురు. కీర్తి తమిళ సంప్రదాయ కుటుంబానికి చెందినవారు. కీర్తి సురేష్‌కు ఓ సోదరి రేవతి సురేష్ ఉంది. ఆమె వీఎఫ్ఎక్స్ స్పెషలిస్ట్‌గా గతంలో షారుక్ ఖాన్‌కు చెందిన రెడ్ చిల్లీస్‌లో పనిచేసింది. కీర్తి సురేష్ 2000 ఆరంభంలోనే బాలతారగా సినిమాల్లోకి ప్రవేశించింది. పైలెట్, అచనేయనేనికిష్టం, కుబేరన్ లాంటి చిత్రాలతోపాటు పలు టెలివిజన్ సీరియల్స్‌లో నటించింది.

ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ దర్శకత్వం వహించిన హారర్ కామెడీ గీతాంజలి చిత్రంలో హీరోయిన్‌గా సినీ రంగ ప్రవేశం చేసింది. ప్రస్తుతం తెలుగులో ప్రఖ్యాత సినీ నటి సావిత్రి జీవిత కథా ఆధారంగా రూపొందుతున్న మహానటిలో సావిత్రి పాత్రను పోషిస్తున్నది. ఈ చిత్రం వచ్చే ఏడాది వేసవిలో రిలీజ్‌కు సిద్ధమవుతున్నది. పరభాష తారలు తెలుగు సినిమాల్లో తమ పాత్రలకు డబ్బింగ్ చెప్పడం చాలా అరుదు. కానీ అజ్ఞాతవాసి చిత్రంలో తన పాత్రకు కీర్తి సురేష్ డబ్బింగ్ చెప్పుకోవడం విశేషం. ఇటీవలనే కీర్తి సురేష్ ఈ చిత్రం కోసం డబ్బింగ్ కార్యక్రమాన్ని పూర్తి చేసుకొన్నది.

# గుడిసెలకు కూడా మరుగుదొడ్లు వుండాలి

**స్థలం లేని వారికి కామన్‌టాయిలెట్లు నిర్మించాలి**
**పంచాయితీరాజ్ ముఖ్య కార్యదర్శి జవహర్ రెడ్డి**
**2018 ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఓడీఎఫ్ జిల్లాగా విశాఖపట్నం**
**జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్**



విశాఖపట్నం: రాష్ట్రమంతటా గుడిసెల్లో కూడా మరుగుదొడ్లు వుంటేనే సంపూర్ణ బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా మారుతుందని పంచాయితీ రాజ్ ముఖ్య కార్యదర్శి కెయస్ జవహర్ రెడ్డి తెలిపారు. గుడిసెల్లో వుండే వారికి స్థలం లేకపోతే కామన్ టాయిలెట్లును నిర్మించాలని ఆదేశించారు. బుధవారం కలక్టరేట్‌లో స్వచ్ఛభారత్, ఉపాధి హామీ, తాగునీటి సరఫరాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. మరుగుదొడ్ల నిర్మాణాల్లో సింగిల్‌పిట్ నిర్మాణాలను ప్రోత్సహించకూడదని, డబుల్ పిట్లు వుండేలా మోటివేట్ చేయాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో కట్టిన మరుగుదొడ్లు చాలామంది వినియోగించడం లేదని ఇకపై అలా జరగకుండా చూడాలని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఏక్సెస్ లేని ఆవాసాలకు మరో 3 వేల రూపాయలను అదనంగా ప్రోత్సాహకం కింద మంజూరు చేయాలని కలక్టర్ కోరగా పరిశీలిస్తామన్నారు. పంచాయితీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖలలో సైట్ ఇంజనీర్ల పోస్టుల కొరత వుందని, వాటిని నింపాలని కలక్టర్ కోరగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 2018 నాటికి విశాఖపట్నం జిల్లాను ఓడీఎఫ్‌గా మార్చడానికి చేపట్టిన కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఇంతవరకూ 123 గ్రామాలను ఓడీఎఫ్‌గా ప్రకటించడం జరిగిందని అన్నారు.

స్వచ్ఛభారత్ మిషన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీధర రెడ్డి మాట్లాడుతూ ఐఇసి కార్యక్రమాల కోసం జిల్లాకు కోటి రూపాయలు నిధులను మంజూరు చేస్తున్నామని, అవగాహనా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు.విశాఖపట్నంలో జియో ట్యాగింగ్‌పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులపై ముఖ్య కార్యదర్శి సమీక్షించారు. ప్రగతిపనులు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటడిఎ పిఓ రవి పట్టంశెట్టి, డుమా పిడి కల్యాణ చక్రవర్తి, జిల్లా పరిషత్ సిఇఓ జయప్రకాష్ నారాయణ్, మండలాభివృద్ధి అధికారులు, మండల ఇంజనీర్లు తదితరులు హాజరైనారు.

# సేవకుడి చేతికి గౌరీ సేవా సంఘం పగ్గాలు



అనకాపల్లి : సేవకుడిగా.... విరాళదాతగా... వాణిజ్య వేత్తగా పట్టణంలోని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కర్రి సన్యాశినాయుడు గురువారం ప్రముఖ సేవా సంస్థ గౌరీ సేవా సంఘం అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఉదయం 10 గంటలకు సంఘం ఆవరణలో జరిగే కార్యక్రమంలో ఆయన పగ్గాలు చేపట్టనున్నారు. ఇప్పటికే భోగలింగేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్‌గా, ఏఎంసి డైరెక్టర్‌గా, గౌరీ సేవాసంఘం అనుబంధ సంస్థ అయిన కొణతాల సుబ్రమణ్యం ఏసీ కళ్యాణ మండపం కన్వీనర్‌గా, విశేష సేవలు అందించిన సన్యాశినాయుడు ఏ పదవి చేపట్టినా ఆ పదవికే వన్నె తేవడం, అందరి మన్ననలు అందుకోవడం పరిపాటిగా మారింది. బెల్లం వ్యాపారిగా రాణిస్తూ ఎంతో మందికి ఉపాధినిస్తూ, వారి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఆయన మాజీ మంత్రి కొణతాల రామకృష్ణకు ఆయన సోదరుడు కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు)కు, అత్యంత విధేయుడు. వినయం, విధేయత, అంకితభావం, క్రమశిక్షణ, కలిగిన సన్యాశినాయుడు సమర్ధతకే మారుపేరు. అంతేకాదు భూ విరాళదాత, గతంలో సతకంపట్టు కనకదుర్గ ఆలయం ప్రతీ ఏటా దసరా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే నాటిక పోటీలకు శాశ్వత విరాళం ప్రకటించి ప్రతీ ఏటా నాటికోత్సవాలు ఆయన కుమారుడు కర్రి రమేష్ పేరుమీద, నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు.' అలాగే పట్టణంలో ప్రముఖ సంస్థ అయిన జార్జ్ క్లబ్, నూతన భవనానికి 5 లక్షలు రూపాయలు విరాళం ఇచ్చి, తనకుమారుడి పేరుమీద భవన నిర్మాణం చేయించారు. ఇలా ఒకటి కాదు, రెండు కాదు ఎన్నో సేవా కార్యక్రమాలు, ఎన్నో విరాళలు, ఎన్నెన్నో... సేవలు చేస్తూ.... సేవకుడిగా తన దాతత్వాన్ని చాటుకుంటున్నారు. గురువారం చేపట్టనున్న గౌరీ సంఘం అధ్యక్ష పదవికి వన్నె తేవాలని ఆశిద్దాం!

గిరి ప్రాంతాల్లో అన్యమత ప్రచారాన్ని అరికట్టేందుకే

# చందన దీక్షలు అమలు చేయించాను

- ఈ దీక్షలను అధికారికంగా ప్రకటన చేయించింది శారదాపీఠమే
- గిరి ప్రాంతాలలో 15 వేల మందికి పైగా దీక్షాధారణ
- శారదామాత సన్నిధిలో చందన దీక్ష పుస్తకావిష్కరణ
- శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



పెందుర్తి: విశాఖ మన్యప్రాంతాలైన పెదబయలు, శ్రీకరి, పాడేరు, అరకు ప్రాంతాలలో అన్యమతంలో చేరిన హిందువులను మరల హిందూమతంలోకి తీసుకువచ్చేందుకు ఆయా ప్రాంతాలలో చందన దీక్షలు గావించి, గిరిపుత్రులలో దైవరాధాన పట్ల భక్తిభావాలు పెంపొందింపజేయడమే ముఖ్యోద్దేశంగా చందన దీక్షా నియమావళికి ప్రాచుర్యాన్ని కలిగించడం జరుగుతోందని షణ్మత స్థాపనాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి పేర్కొన్నారు. బుధవారం విశాఖ శ్రీ శారదా పీఠానికి వచ్చిన చందన మాలాధారులను కలిసి వారిని ఆశీర్వదించి చందన దీక్షా నియమావళి మరియు పూజా విధానం పుస్తకాన్ని శ్రీ శారదామాత సన్నిధిలో ఆవిష్కరించారు. ఈ వేడుక తనకు చాలా ఆనందాన్ని కలిగించిందని స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి తెలియజేశారు. చందన దీక్షాపరులు శారదాపీఠానికి వచ్చి మహాస్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా శ్రీచరణులు మాట్లాడుతూ చందన దీక్ష గురించి శారదాపీఠం విశేష కృషి సల్పినట్లు తెలియజేశారు. సింహాచలంలో ఉన్న అర్చకులుగానీ, అధికారులు గానీ ఈ విషయాన్ని తొలుతగా ఒప్పుకోకపోవడంతో పోరాటం చేసి మరీ ఈ విషయాన్ని అధికారికంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ తరఫున ప్రకటన చేయించింది. ముఖ్యంగా ఆనాటి నుంచి నేటి వరకూ ఈ దీక్షలను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నట్లు తెలియజేస్తూ ఈ సంవత్సరం మన్యం ప్రాంతంలో 15 వేల మందికి పైగా భక్తులు ఈ దీక్షను స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని శ్రీచరణులు వారికి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చందన పెరుమాళ్ పీఠం ప్రతినిధులు మరియు అధిక సంఖ్యలో చందన దీక్షాధారణ చేస్తున్న భక్తులు పాల్గొన్నారు.

# సీఆర్పీల బతుకులు ఉపాధి కూలీల కంటే దారుణం

**సమాన విద్యార్హతలున్నా వేతనాల్లో వివక్ష, విధుల్లో కక్ష**





నర్సీపట్నం : సమాన విద్యార్హతలున్నా విద్యాశాఖలో పని చేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్ విధుల్లో, వేతనాల్లో వివక్ష కొట్టొచ్చినట్లు కనబడుతుంది. గత ఆరు సంవత్సరాల క్రితం రాష్ట్ర వ్యాప్తంగా 3521 మందిని స్కూల్ మోనటరింగ్, మానవ వనరుల నిర్వహణ, ఉపాధ్యాయులు మరింత మెరుగైన విద్యను అందించే వీరు సహకరించేందుకు నియమించారు. రైట్ టు ఎడ్యుకేషన్ 2009 ప్రకారం ఉపాధ్యాయులు బడి బయట ఉండకూడదని ఎమ్మార్పీ వ్యవస్థను రద్దు చేసి సీఆర్పీలను నియమించారు. ఉపాధ్యాయులతో సమాన విద్యార్హత ఉండి రిజర్వేషన్, రోస్టర్, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఎంపిక జరిగాయి. ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ టీచర్(ఐఇఆర్‌టి), కేజిబివిలలో కాంట్రాక్ట్ రెసిడెన్సియల్ టీచర్స్(సిఆర్‌టి), డివిజనల్ లెవెల్ మోనటరింగ్ టీమ్ సభ్యులు(డిసిఎంటి) వీరందరూ బిఇడితో సమాన విద్యార్హత లున్నాయి. అన్ని వ్యవస్థలకు 22వేలకు పైగా వేతనాలు ఇస్తున్నారు. కేవలం బిఇడి విద్యార్హతలు కలిగిన సీఆర్పీలకు మాత్రం 17,775 చెల్లిస్తున్నా 2017 ఆగస్టు 8500 మాత్రమే ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఆర్పీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన పోరాటాలు వినతులు ఫలితం వేతనాల్లో స్వల్ప పెంపు జరిగింది. ఇప్పటికీ అన్యాయాన్ని అనుభవిస్తూనే వస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పోరాటం కొనసాగిస్తున్నారు. ఫోనుబిల్లు, ట్యాబ్, రవా

ణాభత్యం, తదితర పనులకే జీతం సగం వెచ్చించాల్సి వస్తోందని వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం పిఎబి 2016-2017 ఉత్తర్వుల్లో వీరికి 23,500 ఇవ్వాలని విడుదల చేసింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం సదరు నిధులను మళ్లించి తమకు 17వేలు మాత్రమే ఇస్తున్నారని అసోసియేషన్ రాష్ట్ర కోకన్వీనర్ రుత్తల రాజాచంద్ర చెప్పారు. ఆర్‌టిఎ 2009/23(3) ప్రకారం సీఆర్పీలకు 23,500లతో పాటు ట్యాబ్, రవాణా భత్యం ఇతర అలవెన్స్ కేంద్రం ఉత్తర్వు లతో పాటు నిధులు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీరుతో అధికారులు మధ్య అడకత్తెరలో పోక చెక్కవలే నలిగిపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం వీరి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అసోసియేషన్ నాయకులు కోరుతున్నారు.

# విభజన అశాస్త్రీయంగా జరిగింది

**వైకాపా పార్లమెంటరీ పార్టీ నేత మేకపాటి**

న్యూఢిల్లీ : రాష్ట్ర విభజన చాలా అశాస్త్రీయంగా జరిగిందని, రాష్ట్రానికి గుండె కాయలాంటి రాజధాని లేని రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నేత మేకపాటి రాజమోహన్ రెడ్డి విమర్శించారు. బుధవారం ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని పార్లమెంట్ స్ట్రీట్‌లో ఏపీ విద్యార్థుల జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నేత మేకపాటి రాజమోహన్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు పాల్గొన్నారు.

విభజన సమయంలో ఏపీకి ఇచ్చిన హామీలు, ప్రత్యేక హోదా అమలు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఆందోళనలో పాల్గొన్న మేకపాటి విలేకరులతో మాట్లాడుతూ.. విభజన సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని కోరారు. రాజకీయ ఉద్దేశ్యాలతోనే రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించారని విమర్శించారు.

ప్రత్యేక హోదా ఉంటే విద్యార్థుల జీవితాలు ఎంతో బాగుపడేవని, ఎన్నో పరిశ్రమలు వచ్చి ఉండేవని చెప్పారు.

పార్లమెంటులో ఎన్ని మొత్తుకున్నా పట్టించుకోవట్లేదని వ్యాఖ్యానించారు. 2019లో జరుగబోయే ఎన్నికల సమయంలో కేంద్రంలో జరిగే రాజకీయ సమీకరణాల్లో మన రాష్ట్ర ఎంపీల అవసరం ఎంతో ఉంటుందని, అప్పుడైనా ప్రత్యేక హోదా కచ్చితంగా ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. హామీలు అమలుచేయకపోతే జనం క్షమించరని, 2019 ఎన్నికల్లో కచ్చితంగా బుద్ధి చెప్తారని అన్నారు.

కాంగ్రెస్ ఎంపీ కెవీపీ రామచంద్రరావు మాట్లాడుతూ..ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఇచ్చిన ఆరు హామీలు నెరవేర్చాలని కోరారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలుపై రూల్ 184 కింద పార్లమెంటులో నోటీసు ఇస్తున్నామని తెలిపారు.

# మహిళలలో ప్రతిభను గుర్తించేందుకే కేక్ ఫెస్టివల్

**పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు .. ఆహూతులను అలరించిన కేకులు**





విశాఖపట్నం : మహిళల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు వీరుమామ వీ-టీం, వైజాగ్ కిట్టి, లక్కీ షాపింగ్‌మాల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వివిధ రకాల కేక్‌ల తయారీ మరియు కేక్ వాక్ ప్రదర్శనలు నిర్వహించారు. మంగళవారం స్థానిక హొటల్‌లో నిర్వహించిన క్రిస్మస్ సందడి వేడుకల్లో భాగంగా మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా శాంతాక్లాజ్, ఏంజెల్‌లుగా విచిత్ర వస్త్రధారణతో ఆహూతులను అలరించారు.

ఈ కార్యక్రమానికి నగరం నలుమూలల నుంచి మహిళలు, చిన్నారులు వచ్చి అధికంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ ఆకృతులలో మహిళలు తయారు చేసిన కేక్‌లను ప్రదర్శనకు ఉంచారు.

అనంతరం వారికి కేక్‌లతో ర్యాంప్ వాక్, బెస్ట్ కేక్, చిన్నారులకు సూపర్ శాంతా, బ్యూటిఫుల్ ఏంజెల్ పోటీలు నిర్వహించారు.

ఈ పోటీల్లో విజేతలకు సురక్ష హెల్త్ పార్క్ అధినేత డాక్టర్ రఘు, శేషు, మంత్ర సంతోష్, వీటీం సీఈఓ వీరు మామ, సునీత తదితరులు బహుమతులు అందజేశారు.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com